ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
వరంగల్
fb.com/vaartha Digital

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Warangal, Karimnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
17-12-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 316 పేజీలు: 8+16 వెల: 6.50

## సిర్పూర్‌లో 16 మంది
# మావోయిస్టుల అరెస్టు



### పట్టుబడ్డ వారిలో మావోయిస్టు అగ్రనేత బడే చొక్కారావు?
### హైదరాబాద్‌కు తరలింపు
### భారీగా ఆయుధాలు జప్తు

**హైదరాబాద్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరోసారి మావోయిస్టుల రాక అలజడి రేపింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యు) మండలం బాబ్జీపేట పంచాయితీ పరిధిలోని పెద్దదోబ గూడెంలో ఓ ఇంట్లో మావోయిస్టులు వున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఛత్తీస్‌ఘడ్ లో మావోయిస్టుల కోసం పోలీసులు భారీ ఆపరేషన్ సాగుతుండడంతో అక్కడ వున్న నక్సలైట్లు తెలుగు రాష్ట్రాలలో ఆశ్రయం కోసం ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఇక్కడి పోలీసులు సరిహద్దు జిల్లాలలో నిఘా వుంచారు. ఈ క్రమంలోనే సిర్పూర్ (యు) మండలం పెద్దదోబ గూడెంలో నక్సలైట్లు ఆశ్ర యం పొందినట్లు గుర్తించిన పోలీసులు కుమురం భీం ఏఎస్‌పి చిత్తరంజన్ నేతృత్వంలో దాడి చేశారు. ఈ సందర్భంగా మావోయిస్టు సానుభూతిప రులతో కలిసివెళ్లిన పోలీసులు నక్సలైట్లు ఆశ్రయం పొందిన ఇంటిపై దాడిచేసి ఎలాంటి ఎదురు కాల్పులు లేకుండానే అక్కడ వున్న 16 మందిని అ దుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి ఒక ఎకె 47, రెండు ఇన్సాస్ రైఫిళ్లు, కొంత మందుగుండు సామాగ్రిని జప్తు >>2

### ఐడిపిఎల్ భూములపై
# విజిలెన్స్ విచారణ



### రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్16:** భూ కబ్జాలపై ఇటీవల బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవి చేసిన ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ నేపథ్యంలోనే సంచలన పరిణామం చోటు చేసుకుంది. పరిశ్రమల కోసం కేటాయించిన భూములను నివాస ప్రాంతాల ముసుగులో మౌలిక వసతుల కల్పనకు వాడుతున్న రూ.4 వేల కోట్ల భూములపై రేవంత్ సర్కార్ విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. కూకట్‌పల్లి పరిధిలోని సర్వే నెం.376లో అసలు ఏం జరిగిందో లెక్కలు తేల్చి సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం పేర్కొంది.కాగా.. ఎమ్మెల్సీ >>2



మంగళవారం అడ్డీస్ అబాబాలో ఇథియోపియా పిఎం అబీ అహ్మద్‌అలీతో భేటీ అయిన ప్రధాని మోడీ

### ఇథియోపియాలో
# మోడీ
### గ్లోబల్‌సౌత్ పటిష్టతకు కీలక భాగస్వామ్యం: ప్రధాని మోడీ

**అడ్డీస్ అబాబా (ఇథియోపియా), డిసెంబరు 16:** మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ మంగళవారం తూర్పు ఆఫ్రికా దేశం అయిన ఇథియోపియాలో పర్యటన ప్రారంభించారు. నోబెల్ శాంతిపురస్కార గ్రహీత ఇథియోపియా ప్రధాన మంత్రి అబీఅహ్మద్‌అలీ స్వయంగా ప్రధాని మంత్రికి ఎయిర్‌పోర్టులో స్వాగతంపలికి ప్రధాని బసచేసే హోటల్‌కు >>2

## ఐఐఎం మంజూరు
# చేయండి



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీ అయిన సిఎం రేవంత్

### కేంద్రీయ, నవోదయ విద్యాలయాలు నెలకొల్పండి
### మౌలిక సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం
### కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కోరిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్16:** హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ (ఐఐఎం) మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో, 1 కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రిని సీఎం కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు.ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి సీఎం వెల్లడించారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పనకు తాము సిద్ధంగా ఉన్నట్లు సీఎం తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీ ఉందని, అనుకూల వాతావరణం, భిన్న రంగాల ప్రముఖులను అందజేసిన చరిత్రహైదరాబాద్‌కు ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేస్తే అది తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లల అవకాశాలను మెరుగుపర్చుతుందని సీఎం అన్నారు. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు అవసరం ఉందని సీఎం అన్నారు. కొమురం భీం >>2

### విద్యాభివృద్ధికి రుణాలను ఎఫ్ఆర్‌బిఎం నుంచి
# మినహాయించండి
### -కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్‌ను కోరిన సిఎం 2

### నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2

### బిఆర్ఎస్ఎల్పీ సమావేశం
## 21కి వాయిదా

### ఐ బొమ్మ రవికి బిగ్ షాక్
12 రోజుల కస్టడీకి కోర్టు అనుమతి




# నేడు తుది విడత పోలింగ్
### 3752 సర్పంచ్, 28,410 వార్డులకు ఎన్నికలు, కౌంటింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్16:** తెలంగాణ రాష్ట్రంలో తుది విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ బుధవారం జరగనుంది. ఇన్ని రోజులు గ్రామాల్లో నెలకొన్న సందడికి ముగింపు జరగనుంది. తుది విడతలో 182 మండలాల్లో 3752 గ్రామ పంచాయతీలు, 28,410 వార్డుల్లో పోలింగ్ జరగనుంది. మూడో విడతలో >>2




నమ్మకం
ధృవీకరించబడిన కారు చరిత్ర**
3 ఉచిత సేవలు** పొందండి @ 5000++ మారుతి సుజుకీ సర్వీస్ స్టేషన్స్

నాణ్యత
376 నాణ్యతాపరమైన తనిఖీ పాయింట్స్
1 సంవత్సరం వరకు వారంటీ**

True Value యాప్‌ను ఇక్కడ డౌన్‌లోడ్ చేసుకోండి
విచారణ కోసం కాల్ చేయండి 1800 102 1800 | సందర్శించండి www.marutisuzukitruevalue.com
TRUE VALUE CERTIFIED

KARIMNAGAR: ADARSHA AUTOWORLD: 7337442380 | VARUN MOTORS: 9640248417 | ADARSHA AUTOMOTIVES: 7799784428 WARANGAL: ADARSHA AUTOMOTIVES, HANAMKONDA : 8886236633 | WIN MOTORS: 8688827044 | ADARSHA AUTO WORLD: 9133382182 | NALGONDA: PAVAN MOTOR: 8790902165 | NIZAMABAD: VARUN MOTOR: 9052901777 | MAHABUBNAGAR: SRI JAYARAMA MOTORS: 9642826963.

*నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి. వివరణాత్మక నిబంధనల కోసం దయచేసి సమీపంలోని డీలర్‌షిప్‌ను సందర్శించండి. **ధృవీకరించబడిన కారు చరిత్ర & వారంటీ True Value ధృవీకరించబడిన కార్లపై వర్తిస్తుంది. ఉచిత సర్వీస్ లేబర్ ఛార్జీలపై మాత్రమే వర్తిస్తుంది. ఉపయోగించిన చిత్రాలు దృష్టాంత ప్రయోజనాల కోసం మాత్రమే.



మంగళవారం పార్లమెంటు వద్ద ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక, తదితర విపక్షాలకు చెందిన ఎంపీలు

# జనవరిలో దావోస్‌కు రేవంత్, చంద్రబాబు సహా ఐదుగురు సిఎంలు

## ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సుకు భారత్ నుంచి 8 మంది ప్రముఖులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్16:** జనవరిలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎ.రేవంత్‌రెడ్డి(తెలంగాణ), నారా చంద్రబాబునాయుడు(ఆంధ్రప్రదేశ్) జనవరిలో ఒకేసారి విదేశీ పర్యటనలకు వెడుతున్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్ నగరం వేదికగా 2026 జనవరి 18 నుంచి 24 వరకు జరగనున్న ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) వార్షిక సదస్సులో పాల్గొననున్నారు. ఈ క్రమంలో భారత్ నుంచి 8 మంది ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాల సిఎంలతో పాటు అసోం సీఎం హిమంత బిస్వశర్మ, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, సీనియర్ కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, శివరాజ్ చౌహాన్, ప్రహ్లాద్ జోషి ఉన్నారు. వీరితో పాటు గుజరాత్ డిప్యూటీ సీఎం హర్ష రమేశ్ భాయ్ సంఘావీ, ఉత్తరప్రదేశ్ సర్కారుకు చెందిన ఉన్నత స్థాయి బృందం, భారత ప్రభుత్వ పరిశ్రమల ప్రోత్సాహక విభాగం కార్యదర్శి అమర్‌దీప్ సింగ్ భాటియా, అలయన్స్ ఫర్ గ్లోబల్ గుడ్-జెండర్ ఈక్విటీ అండ్ ఈక్వాలిటీ సంస్థ తరఫున మాజీ కేంద్రమంత్రి స్మృతి ఇరానీ సదస్సుకు హాజరుకానున్నారు. ఇంకా ఏయే రాష్ట్ర ప్రభుత్వాలు తమ బృందాలను దావోస్‌కు పంపుతాయనే దానిపై త్వరలోనే మరింత క్లారిటీ రానుంది. డబ్ల్యూఈఎఫ్ వార్షిక సదస్సులో దాదాపు 60 దేశాల ప్రభుత్వాధినేతలు పాల్గొనబోతున్నారు. రికార్డు స్థాయిలో 130 దేశాలకు చెందిన 3వేల మందికిపైగా ప్రపంచ నేతలు, దిగ్గజ కంపెనీల ప్రతినిధులు హాజరుకాబోతున్నారు. భారత్‌లోని వివిధ కంపెనీలకు చెందిన 100 మందికిపైగా సీఈఓలు, అత్యంత కీలక హోదాల్లో ఉన్నవారు దావోస్ సదస్సులో పాల్గొననున్నారు. ఈ జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, టాటా గ్రూప్ తరఫున ఎన్.చంద్రశేఖరన్, బజాజ్ గ్రూప్ తరఫున సంజీవ్ బజాజ్, యాక్సిస్ బ్యాంకు నుంచి అమితాబ్ చౌదరి, గోద్రెజ్ ఇండస్ట్రీస్ నుంచి నాదిర్ గోద్రెజ్, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ నుంచి సజ్జన్ జిందాల్, భారతీ గ్రూప్ నుంచి సునీల్ భారతీ మిట్టల్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకనీ, ఇన్ఫోసిస్ సీఈఓ సలీక్ ఎస్ పరేఖ్, విప్రో నుంచి రిషద్ ప్రేమ్‌జీ, ఎస్సార్ సీఈఓ ప్రశాంత్ రూయా, ఎస్‌బీఐ నుంచి చల్లా శ్రీనివాసులు సెట్టి, ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ అర్విందర్ సింగ్ సాహ్నీ, గెయిల్ నుంచి సందీప్ కుమార్ గుప్తా ఉన్నారు. జుబిలంట్ భార్తియ గ్రూప్ నుంచి హరి ఎస్ భార్తియ, జెరోదా నుంచి నిఖిల్ కామత్, పేటీఎం నుంచి విజయ్ శేఖర్ శర్మ, రిన్యూ సీఈఓ సుమంత్ సిన్హా, ఎన్‌టీపీసీ నుంచి గుర్దీప్ సింగ్, ఆర్‌ఈసీ నుంచి జితేంద్ర శ్రీవాస్తవ కూడా సదస్సుకు హాజరవుతారు. పలు ముఖ్యమైన అంతర్జాతీయ సంస్థల ఉన్నతాధికారులు కూడా ఈ సదస్సులో పాల్గొననున్నారు. ఈ జాబితాలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ ఎస్ బంగా, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జీవా, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ ప్రెసిడెంట్ క్రిస్టిన్ లగార్డే, యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లీయెన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ ఘెబ్రెయెసుస్, యునెస్కో డైరెక్టర్ జనరల్ ఖాలెద్ ఎల్ ఎనానీ, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) డైరెక్టర్ జనరల్ ఎన్‌గోజీ ఒకోంజో ఇవీలా, లండన్ మేయర్ సాదిఖ్ ఖాన్ ఉన్నారు. జీ7, జీ20, బ్రిక్స్ గ్రూప్స్‌లలోని దేశాల ప్రభుత్వాధినేతలు లేదా అధికార ప్రతినిధులు కూడా ఈ సదస్సులో పాల్గొనే అవకాశం ఉంది.

# ఐ బొమ్మ రవికి బిగ్ షాక్

## 12 రోజుల కస్టడీకి కోర్టు అనుమతి

**హైదరాబాద్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అనేక భాషల సినిమాలతో పాటు ఓటిటి కంటెంట్లను అధునాతన టెక్నాలజిని వాడి పైరసీ చేసి ఐ బొమ్మ, బప్పం టివిలో ఉచితంగా ప్రసారం చేసిన ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మంది రవికి బిగ్ షాక్ తగిలింది. ఇప్పటికే రెండుసార్లు ఎని మిది రోజుల పాటు పోలీసు కస్టడీ విచారణను ఎదుర్కొన్న రవిని మరో నాలుగు కేసుల్లో 12 రోజుల పాటు కస్టడీ విచారణకు అనుమతిస్తూ నాంప ల్లి కోర్టు మంగళవారం ఆదేశాలు ఇచ్చింది. వారం రోజుల క్రితం నాలుగు కేసుల్లో మూడు రోజుల కస్టడీకి రవిని ఇవ్వగా పోలీసులు దీనిని వ్యతిరేకి ంచారు. ఇతన్ని నాలుగు కేసుల్లో రెండు వారాలు లేదా వారం రోజుల పాటైనా కస్టడీకి ఇవ్వాలని, అలా అయితేనే అన్ని అంశాలను వెలికితీసే అవ కాశం వుంటుందని కోరారు. ఇదే సమయంలో పోలీసు కస్టడీని రవి న్యాయవాది వ్యతిరేకించడంతో పాటు తన క్లయింట్‌కు వెంటనే బెయిల్ మం జూరు చేయాలని కోరారు. ఇరువర్గాల వాదనలు గత వారం ముగియగా దీనిపై మంగళవారం నాడు న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తూ పోలీసులు కోరినట్లుగా రవిని నాలుగు కేసుల్లో ఏకంగా 12 రోజుల పాటు కస్టడీకి ఇస్తున్నట్లు ప్రకటించారు. ఒక్కో కేసులో ఇతన్ని మూడు రోజుల పాటు విచా రించాలని ఆయన ఆదేశించారు. కాగా ఈ నెల 18వ తేదీ నుంచి రవిని పోలీసులు చంచల్‌గూడ జైలు నుంచి కస్టడీలోకి తీసుకుని విచారించనునా న్నరు.

# నేడు తుది విడత పోలింగ్

>> మొత్తం 4159 సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. 3752 సర్పంచ్ స్థానాలకు 12,652 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం 36,425 వార్డులకుగానూ 7,908 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. ప్రస్తుతం జరుగుతున్న వార్డుల్లో 75,725 మంది అభ్యర్థులు బరిలో దిగారు. 11 సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదు.

రెండు గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిలిపివేశారు. తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 53 లక్షల 6వేల 401 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో 26 లక్షల 1861 పురుష ఓటర్లు, 27 లక్షల 4 వేల 394 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలాగే 146 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. తుది విడత పంచాయతీ ఎన్నికల కోసం 36 వేల 483 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. బుధవారం) ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తుది విడత గ్రామ పంచాయతీ పోలింగ్ జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల కౌంటింగ్ ప్రారంభమై ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# మంజూరు చేయండి

>> ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఐడిపిఎల్ భూములపై

# విజిలెన్స్ విచారణ

>> కవిత, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరస్పర ఆరోపణల నేపథ్యంలో ఈ భూ కబ్జా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌లోని ఐడీపీఎల్ పరిశ్రమకు చెందిన విలువైన భూములను నిబంధనలకు విరుద్ధంగా క్రమబద్ధీకరించి, వివిధ శాఖల అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లుగా మేడ్చల్ కలెక్టర్ గుర్తించారు. ఇండస్ట్రియల్ జోన్ అని తెలిసి కూడా జీహెచ్ఎంసీ, విద్యుత్ శాఖ, జలమండలి ప్రైవేటు నిర్మాణాలకు పర్మిషన్లు ఇచ్చినట్లుగా ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ మొత్తం వ్యవహారంపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి స్పెషల్ ఫోకస్ పెట్టారు. అయితే, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఆయన కుమారుడికి అడ్డగోలుగా అనుమతులు ఇచ్చిన వారిలో వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన అధికారుల సంఖ్య 50కి పైగా ఉన్నట్లుగా సమాచారం. తాజాగా, ఐడీపీఎల్ (ıదీశిలి) భూములపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించడంతో మరిన్ని ఆక్రమాలు బయటకు రానున్నాయి.

## వారం - వర్జ్యం

**17-12-2025, బుధవారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, మార్గశిరమాసం, దక్షిణాయణం హేమంత ఋతువు, కృష్ణపక్షం**
త్రయోదశి రా.2.32
విశాఖ సా.5.10, మూలా కార్తె
వర్జ్యం : రా.9.39-11.27
దు.ఉ.11.42-12.27,
శుభసమయం: 6.30-7.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** చిన్ననాటి మిత్రుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. నూతన వస్తువులు కొనుగోలు. మిత్రుల కలయిక.

**వృషభం:** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. నూతన పెట్టుబడులకు అనుకూలం. శుభకార్యాలు.

**మిథునం:** కుటుంబ సభ్యులతో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. ఇంటా బయటా మీదే పై చేయిగా ఉంటుంది.

**కర్కాటకం :** సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతారు. క్రయ విక్రయాలలో లాభాలు.

**సింహం:** కొత్త వ్యాపార, విద్యా సంబంధితమైన విషయములకు, గృహ నిర్మాణాలకు అనుకూలం. మిత్రుల కలయిక.

**కన్య :** సన్నిహితుల సహకారము పూర్తిగా లభించుట వలన కొన్ని కార్యక్రమములలో విజయాలను చవిచూస్తారు.

**తుల :** ఆర్థిక పరిస్థితులు మెరుగుపడుట వలన మానసిక ఉల్లాసమును కలిగి యుంటారు. వస్త్రా లాభాలు.

**వృశ్చికం:** అధికారుల అండదండలు లభించుటవలన వృత్తి యందు రాణించ గలుగుతారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** సంతాన, ఆధ్యాత్మిక విషయములు సంతృప్తిని ఇస్తాయి. భార్యవైపు బంధువులకు సాయం చేస్తారు.

**మకరం:** అధికారులతో సహోద్యోగులతో స్నేహ భావముతో మెలగండి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కుంభం:** వ్యాపారములో, వృత్తిలో మీరు చూపించే నైపుణ్యమునకు గాను, మంచి అభివృద్ధిని సాధిస్తారు. మిత్రుల కలయిక.

**మీనం :** విదేశీయానములకు, ఉద్యోగ ప్రయత్నములకు మీరు చేసే కృషి సానుకూల పడుతుంది. కాంట్రాక్టులు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విద్యాభివృద్ధికి రుణాలను ఎఫ్ఆర్‌బిఎం నుంచి మినహాయించండి

## కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్‌ను కోరిన సిఎం


మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌తో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్16:** తెలంగాణ విద్యా రంగాభివృద్ధికి తాము తీసుకుంటున్న చర్యలకు మద్దతుగా నిలవాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో పార్లమెంట్‌లోని ఆమె ఛాంబర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా 105 శాసనసభ నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల (వైఐఆర్ఎస్) ప్రాధాన్యతను కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. 5 నుంచి12 తరగతుల వరకు ఉండే ఒక్కో వైఐఆర్ఎస్‌లో 2,560 మంది విద్యార్థులు ఉంటారని, మొత్తంగా 105పాఠశాలతో 2.70 లక్షల మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా నాణ్యమైన విద్యాబోధన లభిస్తుందని సీఎం వివరించారు. వైఐఆర్ఎస్‌లు సమీప ప్రభుత్వ పాఠశాలలకు విద్యా హబ్‌లుగా ఉండడంతో పరోక్షంగా లక్షలాది మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం తెలియజేశారు. అత్యాధునిక వసతులు, లేబొరేటరీలు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు మరో రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు. మొత్తంగా రాష్ట్రంలో విద్యా రంగం సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం రూ.30 వేల కోట్లు వెచ్చించినున్నట్లు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నిధుల సమీకరణకు తాము ప్రత్యేక ప్రయోజన సంస్థ (ఎస్‌పిసి) ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని, దాని ద్వారా సేకరించే రుణాలకు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. విద్యా రంగంపై తమ ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని మానవ వనరుల అభివృద్ధికి చేస్తున్న పెట్టుబడిగా భావించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు... తెలంగాణలో విద్యా రంగం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చూపుతున్న చొరవను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. వైఐఆర్ఎస్ మోడల్ బాగుందన్న కేంద్ర మంత్రి ఎస్‌పిసికి సంబంధించిన వివరాలను అందజేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# 16 మంది మావోయిస్టుల అరెస్టు

>> చేశారు. పట్టుబడ్డ వారిలో మావోయస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, పార్టీ అగ్రనేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ వున్నట్లు తెలిసింది. అరెస్టయిన నక్సలైట్లలో తొమ్మిది మంది మహిళలు కూడా వున్నట్లు తెలిసింది. నక్సలైట్లకు ఆశ్రయం ఇచ్చిన పెద్దబోడ వాసులు ముగ్గురిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నా రు. పట్టుబడ్డ మావోయిస్టులంతా ఛత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్ వాసులుగా చెబుతున్నారు. వీరందరిని హైదరాబాద్‌కు ప్రత్యేక వాహనంలో తరలించి ఒ క రహస్య ప్రాంతంలో ఎస్ఐబి పోలీసుల సమక్షంలో విచారిస్తున్నారు. వీరిని బుధవారం అరెస్టు చూపే వీలుంది. కాగా నక్సలైట్ల అరెస్టు గురించి పోలీసులు మౌనం వహించారు. అరెస్టయిన వారిలో వున్నట్లుగా చెబుతున్న బడే చొక్కారావు స్వగ్రామం ములుగు జిల్లా కాల్వపల్లి. వీరిని వెంటనే కోర్టులో హాజరు పరచాలని పౌర హక్కుల సంఘం నాయకులు కోరుతున్నారు.

**సెల్‌ఫోన్ వినియోగించడంతో పట్టుబడ్డ నక్సలైట్లు...?**

ఇదిలావుండగా ఆసిఫాబాద్‌లో నక్సలైట్లు పట్టుబడిన ఉదంతం వెనుక వారు వినియోగించిన సెల్‌ఫోన్లే కారణమని తెలుస్తోంది. ఛత్తీస్‌ఘడ్‌కు చెం దిన మావోయిస్టు అగ్రనేతలతో పాటు ముఖ్య నేతలు వాడే సెల్‌ఫోన్ నంబర్లను పోలీసులు సేకరించి వాటిపై కొంతకాలంగా నిఘా వుంచారు. ము ఖ్యంగా ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన అనుమానిత ఫోన్లు తెలంగాణ సరిహద్దుల్లో వాడితే నిఘా వర్గాలకు ఇట్టే తెలిసిపోతుంది.

ఇటువంటి పరిస్థితుల్లోనే ఛ త్తీస్‌ఘడ్‌లో కూంబింగ్ నేపథ్యంలో తెలంగాణలో కొంతకాలం ఆశ్రయం పొందాలని వచ్చిన మావోయిస్టులు తమ అనుచరులతో సెల్‌ఫోన్లో వరుసగా మాట్లాడారని తెలిసింది. దీనిని పసిగట్టిన నిఘా వర్గాలు పోలీసులకు పక్కా సమాచారం అందించడంతో వారు అందరిని అరెస్టు చేశారు.

# బిఆర్ఎస్ఎల్పీ సమావేశం 21కి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్16:** ఈ నెల 19న జరగాల్సిన బీఆర్ఎస్ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం వాయిదా పడింది. బీఆర్ఎస్ (తీళిళీ) అధినేత కేసీఆర్ (రీదిళి) ఆదేశాల మేరకు డిసెంబర్ 21న ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ సీనియర్ నేత హరీశ్ రావు వెల్లడించారు. ఈ నెల 19వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొనడం కోసం వాయిదా వేయడం జరిగింది. ఈనెల 21న కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొననున్నారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడంలో చూపిస్తున్న నిరక్ష్య వైఖరిపై ఈ సమావేశంలో చర్చ జరుగనున్నది. గోదావరి, కృష్ణ జలాలను కొల్లగొడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దోపిడీని అడ్డుకోవడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రజల రైతాంగ సాగునీటి హకులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని బీఆర్ఎస్ భావిస్తున్నది. ఏపీ జలదోపిడీపై తెలంగాణ ప్రజా ఉద్యమాలు ఎలా చేపట్టాలనే అంశంపై పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి అధినేత కేసీఆర్ లోతుగా చర్చించనున్నారు.


మంగళవారం అడ్డీస్ అబాబాలో ప్రవాస భారతీయులతో ప్రధాని మోడీ, ఇథియోపియా పిఎం అబీ అహ్మద్‌అలీ

# ఇథియోపియాలో మోడీ

>> తోడ్కొని వెళ్లారు. మార్గమధ్యంలో నగరంలోని సైన్స్ మ్యూజియం, ఫ్రెండిషప్‌పార్క్‌లు కూడా ప్రధాని సందర్శించారు. నాగరికత పరంగా రెండుదేశాలో ప్రాచీన స్వాభావిక నాగరికతతో ఉన్నాయని మోడీ సందర్భంగా తన సోషల్‌మీడియాఖాతాలోపోస్టుచేసారు. ఇథియేపియో ఒక గొప్పచరిత్ర ఉన్న దేశమని, సంస్కృతి సాంప్రదాయాలకు విలువలిచ్చే దేశంగా మోడీ కొనియాడారు. జోర్డాన్ పర్యటనను ముగించుకున్న ప్రధాని అక్కడినుంచేనేరుగా ఇథియోపియాకు చేరుకున్నారు. తన జోర్డాన్‌పర్యటన సత్ఫలితాలిచ్చిందని భారత్‌జోర్డాన్ ఫలితాలు మరింత పటిష్టం కాగలవని ఆకాంక్షిస్తున్నట్లు ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు. మంగళ, బుధవాల్లో జరిగే ఇథియోపియా టూర్‌లోప్రధాని అబి అహ్మద్ అలీతో విస్తృతస్థాయిలో ద్వైపాక్షిక భేటీ నిర్వహిస్తారు. ఆఫ్రికా కూటమికి ప్రధాన కేంద్రంగా కూడా ఉన్న అడ్డీస్ అబాబా పర్యటన తనకు ఎంతోప్రత్యేకమని మోడీ పేరొనకన్నారు. 2023లో జి20 అధ్యక్ష స్థానంలో ఉన్నపుడు ఆఫ్రికన్‌యూనియన్‌ను జి20లో శాశ్వత సభ్యదేశంగా ఆహ్వానించిన అంశాన్ని గుర్తుచేసుకున్నారు. పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి మోడీప్రసంగిస్తారు. అలాగే భారత సంతతి కుటుంబాలను కూడా కలుసుకుంటారు. గ్లోబల్‌సౌత్ దిశగా భారత్ ఇథియోపియాల సహకారం వర్ధిల్లుతుందని భావిస్తున్నట్లు మోడీ తన సందేశంలోపేర్కొన్నారు.

మోడీ పర్యటనలో ఈ సారి ఆయా దేశ అధ్యక్షులు యువరాజులు స్వయంగా తమ వాహనంలో మోడీని తోడ్కొని రావడం విశేషంగా భావిస్తున్నారు. ప్రపంచదేశాల్లో భారత ప్రతిష్ట ఇనుమడిస్తోందనడానికి ఇదొక ఉదాహరణగా నిలిచింది. షాంఘై సహకారసంస్థ సమావేశాల్లో పాల్గొన్న ప్రధానిమోడీ చైనాలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోకలిసి ఒకే కారులో పయనించారు. అలాగే పుతిన్ భారత పర్యటనలో కూడా పుతిన్‌ను తన వాహనంలోనే ప్రయాణించేటట్లు మోడీ ఏర్పాట్లుచేసుకన్నారు. జోర్డాన్ పర్యటనలో సైతం యువరాజు స్వయంగా మోడీని తన కారులో ఎక్కించుకుని ఎయిర్‌పోర్టువరకుతోడ్కొని వచ్చారు. ఆయనతోపాటే మరో వాహనంలో జోర్డాన్‌రాజు కూడా ఎయిర్‌పోర్టుకు వచ్చి వీడ్కోలు పలికారు. ఇపుడు రెండో దేశం అయిన ఇథియోపియాలో కూడా ప్రధాని అబిఅహ్మద్ అలీ ప్రధానిమోడీని స్వయంగా ఆయనే వాహనాన్ని నడుపుకుంటూ మోడీ బసచేసిన హోటల్‌కు తోడ్కొని వచ్చారు.

మోడీ ప్రతిష్టకు భారత గౌరవప్రతిష్టలకు ఇదొక నిదర్శనంగా విదేశాంగశాఖ అభివర్ణించింది. మోడీ ఇథియోపియా పర్యటనపైభారత విదేశాంగప్రతినిధి రణదీప్ జైస్వాల్‌మాట్లాడుతూ గ్లోబల్‌సౌత్‌లోను, బ్రిక్స్ కూటమి సభ్యదేశంగా ఇథియోపియా భారత్‌కీలక భాగస్వామి అన్నారు. అన్నిరంగాలపైనా ఇథియోపియా ప్రధానితో ప్రధానిమోడీ ద్వైపాక్షిక చర్చలుజరుపుతారని అన్నారు. ప్రజాస్వామ్యానికి మాతృభూమిగా భారత్‌ప్రయాణంపై మోడీ ఇథియోపియా ఉభయసభలనుద్దేశించి ప్రసంగిస్తారని చెప్పారు.

## కొండగట్టు అంజన్న ఆలయానికి

# అటవీ శాఖ షోకాజ్ నోటీసు

## అటవీ శాఖ పరిధిలోని 6 ఎకరాల భూమిని ఆక్రమించారని ఆరోపణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్16:** తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో ఉన్న సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ అంజనేయ స్వామి ఆలయం ప్రస్తుతం అటవీ శాఖ, దేవాదాయ శాఖ మధ్య కీలక వివాదానికి కేంద్రంగా మారింది. అటవీ శాఖ అధికారులు ఆలయ నిర్వహణ కమిటీకి నేరుగా షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో, భక్తులలో, స్థానికులలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అటవీ శాఖ అధికారులు జారీ చేసిన నోటీసులలో, ఆలయ నిర్వహణ కమిటీ 684 బ్లాక్ అటవీశాఖ పరిధిలోని దాదాపు 6 ఎకరాల అటవీ భూమిని ఆక్రమించారని స్పష్టంగా ఆరోపించారు. ఈ ఆక్రమణ భూమిలో అక్రమ నిర్మాణాలు జరిగాయని, ఇది అటవీ సంరక్షణ చట్టాలను ఉల్లంఘించడమేనని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా, ఈ ఆరు ఎకరాల విస్తీర్ణంలోనే అన్నదాన సత్రం, వాటర్ ప్లాంట్, వాహన పూజ షెడ్, ఎగ్జిక్యూటివ్ బిల్డింగ్, సాగర్ గెస్ట్ హౌస్, పబ్లిక్ టాయిలెట్స్ వంటి ఆలయానికి సంబంధించిన ముఖ్యమైన కట్టడాలు ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంలో అటవీ శాఖ ఫారెస్ట్ కన్సర్వేషన్ యాక్ట్ కింద నోటీసులు జారీ చేసింది. అటవీ భూమిలో నాన్‌ఫారెస్ట్ పనులు చేపట్టడానికి కన్సర్వేషన్ యాక్ట్ 2తి ప్రకారం కేంద్ర అటవీ శాఖ అనుమతులు తప్పనిసరి అని నోటీసులో స్పష్టంగా పేర్కొనబడింది. అంతేకాకుండా, ఫారెస్ట్ వైల్డ్‌ఫ్ కన్సర్వేషన్ యాక్లోని 3తి మరియు 38 సెక్షన్ల కింద ఈ నోటీసులు ఇవ్వబడ్డాయి. ఈ నోటీసులకు తగినవివరణ ఇవ్వనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అటవీఆలయ అధికారులను హెచ్చరించింది. అయితే, ఇంతటి కీలకమైన అంశంపై దేవాదాయ శాఖ. అటవీ శాఖ అధికారులు ఇద్దరూ మౌనం వహించడం, ఈ నోటీసుల గోప్యతపై పలు సందేహాలను, అనుమానాలను పెంచుతోంది. శతాబ్దాల నాటి పురాతన ఆలయాన్ని ఇలా టార్గెట్ చేయడంపై భక్తులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొండగట్టు అంజన్న సన్నిధిపై జరిగిన ఈ చర్యను భక్తులు విశ్వాసాలపై దాడిగా అభివర్ణిస్తూ మండిపడుతు న్నారు. దేవాదాయ శాఖ వర్సెస్ అటవీ శాఖ మధ్య నెలకొన్న ఈ వివాదం, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# విద్యుత్ శాఖ, గీతం 'వర్సిటీపై హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) బకాయిలు వసూలు చేసే విషయంలో వ్యవహరిస్తున్న తీరు పట్ల హైకోర్టు దర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే సమయంలో తెలంగాణలోని గీతం డీమ్డ్ యూనివర్సిటీ ని కూడా తప్పుపట్టింది. సామాన్యులు వెయ్యి రూపాయలు బకాయిలు ఉంటేనే ముక్కు పిండి వసూలు చేసే విద్యుత్ శాఖ అధికారులు, గీతం యూనివర్సిటీ వంద కోట్ల బకాయిలు ఉంటే ఇంతకాలం ఎలా చూసి చూడకుండా ఉన్నారని మండిపడింది. అయితే హైదరాబాద్‌లోని గీతం యూనివర్సిటీ దాదాపు 17 ఏళ్ల నుండి విద్యుత్ బిల్లులు చెల్లించకపోయినా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఉదాశీన వైఖరి అవలం బించింది. చివరకు ఆలస్యంగా కళ్లు తెరచిన విద్యుత్ పంపిణీ సంస్థ తీవ్ర జాప్యం అనంతరం ఎట్టకేలకు గీతం యూనివర్సిటీకి నోటీసులు జారీ చేసింది. 2008 నుంచి ఇప్పటివరకు సుమారు 118 కోట్ల రూపాయల మేర విద్యుత్ వాడకం బిల్లు చెల్లించలేదని అధికారులు ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే ఈ నోటీసులను సవాల్ చేస్తూ గీతం యూనివర్సిటీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ వ్యవహారాన్ని విచారించిన జస్టిస్ నగేష్ భీమపాక తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలు వెయ్యి రూపాయలు బిల్లు కట్టకపోతేనే విద్యుత్ కనెక్షన్ కట్ చేస్తున్నారని, అలాంటప్పుడు గీతం యూనివర్సిటీకి ప్రత్యేక వెసులుబాటు ఎందుకని ప్రశ్నించారు. ఈ అంశంపై పూర్తి వివరాలు ఇవ్వాలని, సూపరింటెండెంట్ ఇంజినీర్ వ్యక్తిగతంగా హాజరుకావాలని హైకోర్టు ఆదేశించింది.

# నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి ముర్ము

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్16:** శీతాకాలం విడిది కోసం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం హైదరాబాద్ రానున్నారు. రేపు మధ్యాహ్నం 2.25 గంటలకు హైదరాబాద్‌లోని హాకీంపేట ఎయిర్ పోర్టుకు ప్రత్యేక విమానంలో ఆమె చేరుకోనున్నారు. డిసెంబర్ 17 నుంచి 22వ తేదీ వరకు అంటే.. మొత్తం ఐదు రోజుల పాటు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ద్రౌపది ముర్ము బస చేయనున్నారు. డిసెంబర్ 19వ తేదీన రామోజీ ఫిలిం సిటీకి వెళ్లనున్నారు. ఆ రోజు ఉదయం 11.00 గంటలకు ఈ ఫిలిం సిటీ వేదికగా జరగనున్న ఆల్ ఇండియా పబ్లిక్ సర్వీస్ కమిషనర్ల జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించనున్నారు. డిసెంబర్ 20వ తేదీన గచ్చిబౌలిలోని శాంతి సరోవర్‌లో జరిగే సదస్సుకు ముర్ము హాజరవుతారు. హైదరాబాద్‌లో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై ఇప్పటికే ప్రభుత్వం సమీక్ష నిర్వహించింది. సైబరాబాద్ పరిధిలో డ్రోన్ల ఎగురవేతపై పోలీసులు ఆంక్షలు విధించారు. అలాగే అల్వాల్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ల పరిధిలో 17నుంచి 22 వరకు డ్రోన్లు, పారా గ్లైడర్లు, రిమోట్ కంట్రోల్డ్ మైక్రో లైట్ ఎయిర్‌క్రాఫ్టుల ఎగురవేతపై నిషేధం విధించారు.

వార్త

బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.

-అండర్సన్

# ప్రకృతితో చెలగాటాలొద్దు

మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణా, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనేక మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది మానవుడినే. మానవుని పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాధుడే లేకుండాపోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి దానికి తూట్లు పొడవడం దురదృష్టకరం. ఫలితంగా మానవాళిపై ప్రకృతి చేస్తున్న విలయతాండవంతో అతలాకుతలం అవుతున్నారు. సముద్రాలు పొంగి దేశాలకు దేశాలే కనుమరగయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తాజాగా తువాలా దేశం కనుమరగయ్యే ప్రమాదంలోకి చేరుకోవడంతో ఆ దేశ వాసులకు ఆస్ట్రేలియా ఆశ్రయం కల్పించేందుకు అంగీకరించింది. దశలవారీగా వారిని తమ దేశంలోకి అనుమతించి అన్ని వసతులు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆస్ట్రేలియా ఇప్పటికే ప్రకటించింది. దీంతో ఒక్కసారిగా మూడువేల మంది తువాలా దేశస్థులు దరఖాస్తులు చేసుకున్నారు. అయితే దశల వారీగా వారిని అనుమతిస్తామని ప్రస్తుతం మొదటి విడతగా 280మందిని మాత్రమే అనుమతికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆ దేశం ప్రకటించింది. సముద్ర తీరంలో ఉన్న అనేక దేశాల పరిస్థితి రానురాను ఆందోళనకరంగా తయారవుతున్నది. పర్యావరణాన్ని మానవుడు ఎంతటి విఘాతం కల్పిస్తున్నాడో అంతకు రెట్టింపు స్థాయిలో ప్రకృతి విరుచుకుపడుతున్నది. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలు కూడా పర్యావరణానికి చేటుతెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలుపెడితే కొండలను తొలచి, ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనావాసాలుగా మార్చడం ఒక్కటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్నిమార్గాల్లో నిత్యం అన్వేషణ, విధ్వంసం కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో ఏడెనిమిదేళ్లలో ఇండియా జనాభా 150 కోట్లకుపైగా చేరుకుంటుందని అందుకు తగినట్టుగా సహజవనరులపై ఒత్తిడి పెరుగుతుందని ముఖ్యంగాఅటవీ సంపద హరించుకుపోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారతదేశంలో దాదాపుప్రతిరోజూ మూడువందల ముప్పై ఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతున్నదని ఐక్యరాజ్యసమితి నివేదికలో వెల్లడించింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు, నదీలోయల్లోప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కల్పిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నది. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ఎంతటినష్టం చేకూరుస్తున్నదో ప్రజల్లోఅవగాహన కల్పించడంలోఅధికార వర్గాలు విఫలమవుతున్నాయని చెప్పొచ్చు. ఇక పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాల వాడకం గురించి చెప్పక్కర్లేదు. పరిశ్రమలు వదులుతున్న పొగ, ధూళికణాలు, తదితరవన్నీ కలిసి వాయు కాలుష్యాన్ని పెంచుతున్నాయి. తాజాగా ఢిల్లీలో వాయుకాలుష్యం తారస్థాయికి చేరుకున్నది. ఎన్నో పరిమితులు విధించారు. డీజిల్ వాహనాలు తిరగకుండా నిషేధం విధించారు. మరొకపక్క పాఠశాలలకు సెలవులు ప్రకటించి వర్క్‌ఫ్రమ్ హోమ్‌లో నడుపుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగిప్రపంచంలోని తీర ప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకుగురయ్యే ప్రమాదం ఉందని ఏనాడోపర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. మరొకపక్క పర్యా వరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా వర్షాలు కురవక పోవడం, కురిస్తే ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోయింది. అంతేకాదు వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు లాంటివి ఉపద్రవాలు చోటు చేసుకుంటున్నాయి. యేటా 380కిపైగా ప్రపంచవ్యాప్తంగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్ల డిస్తున్నాయి. లక్షలాది మంది ఈఉపద్రవాలతో ప్రాణాలు పోగొట్టుకుంటుంటే కోట్లసంఖ్యలో రోగపీడితులు అవుతున్నారు. పాకిస్థాన్, ఇరాన్, హైతి, న్యూజిలాండ్ నేపాలు, జపాన్, జర్మనీ లాంటి దేశాల్లో గత నాలుగైదేళ్లుగా వస్తున్న భూకంపాలు ప్రళయాలనే సృష్టిస్తున్నాయని చెప్పొచ్చు. మొన్న ఆ మధ్య సిరియాలో భూకంపం కారణంగా దాదాపు తొమ్మిదివేల మందికిపైగా అసువులు భాసారు. మొరాకలో వచ్చిన ప్రకంపనాలతో దాదాపు నాలుగువేల మంది జీవితాలు సజీవ సమాధి అయిపోయాయి. పశ్చిమ పాకిస్థాన్‌లో తరుచుగా వస్తున్న భూకం పాలకు అక్కడిప్రజలు వణికిపోతున్నారు. భారత దేశానికి సంబంధించి కూడా అనేక ప్రాంతాల్లో భూప్రకంపనాలు కన్పిస్తూనే ఉన్నాయి. పాలకులు తీసుకుంటున్న ముందు జాగ్రత్తల వల్ల ఉపద్రవాలకు సంబంధించి ప్రాణ, ఆస్తుల నష్టం కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణ సమతుల్యత దెబ్బతిన్న కారణంగా ఏర్పడుతున్న ప్రకృతి విజృంభణకు అడ్డుకట్టవేయలేక పోతున్నారు. ఏదిఏమైనా ఈఉపద్రవాలనియంత్రణకుపర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

లోకులు తొందరగా నిందిస్తారు. అంత త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.



రామకృష్ణ పరమహంస

మూర్ఖుని హృదయం నాలుక మీద ఉంటుంది. వివేకవంతుని నాలుక హృదయంలో ఉంటుంది.



ఫ్రాంక్లిన్

# ఆర్థికపంథా మారితేనే ముందడుగు

ప్రజలందరూ జీవించడానికి కనీసమౌలిక సదుపాయాలు కావాలి. పరిశుభ్రమైన త్రాగునీరు, వ్యవసాయానికి సాగునీరు పుష్కలంగా అందుబాటులో ఉండాలి. రైల్వే, రోడ్డు, సదుపాయాలు మరింతగా మెరుగుపడాలి. గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ప్రజలందరికీఉచిత విద్య అందించాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఆకలితో తనువు చాలించే పరిస్థితులు మారాలి. ఉచిత పథకాల వలన ప్రజలపైమోయ లేనివన్నుల భారంపడతుండడం సముచి తంకాదు. గతంలో పోల్చిచూస్తే భారత్‌లోఉపాధి అవకాశాలు పెరిగిన మాటవాస్తవం. సర్వీసు రంగం, తయారీ రంగం పుంజుకున్న మాటయథార్థం. అయితే నేటికీ భారత్‌ను అభివృద్ధి చెందుతున్న దేశంగానే పరిగణిస్తున్నారే తప్పఅభివృద్ధి చెందిన దేశంగా భావించడం లేదెందుకు? ఈ పరిస్థితులను బేరీజు వేసుకుని భారత్ తన ఆర్థికపంథాను నిర్ణయించుకోవాలి. దేశంలోని సహజ సంపదను, యువశక్తిని సద్వినియోగం చేసుకుని ప్రపంచ దేశాలకుధీటుగా ఎదగాలి.



సుంకవల్లి సత్తిరాజు

అంకెలు అభివృద్ధిని సూచిస్తాయా? అంచనాలు అభివృద్ధికి సంకేతాలా? అనే మీమాంస ప్రజల్లో కలగడం సహజం. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా చెప్పుకుంటున్న అమెరికా లాంటి దేశాలే అనేక ఆర్థిక ఒడిదుడుకులనుఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇతర దేశాల బలహీనతలను ఆసరాగా చేసుకుని ఆయా దేశాల్లోని విలువైన ఖనిజ సంపదను కొల్లగొట్టి, తన ఆర్థికవ్యవస్థను చక్కదిద్దుకోవడానికి అమెరికా చేస్తున్న ప్రయత్నాలే ఇందుకు ప్రత్యక్ష తార్కాణం. కొన్ని దేశాలు ఆర్థికంగా దివాలాతీసి, అప్పులతో నెట్టుకొస్తు న్నా వాటిని కూడా ఆర్థికంగా ఉన్నతమైన దేశాలుగా కొన్ని ప్రపంచ ప్రఖ్యాత ఆర్థిక అంచనా సంస్థలు పేర్కొనడం వర్త మానంలో జరుగుతున్న ఒక ప్రహసనంగా పేర్కొనవచ్చు. ఈ నేపథ్యంలో అభివృద్ధికి, బలమైన ఆర్థిక వ్యవస్థకు నిజమైన నిర్వచనం అన్వేషించవలసిన పరిస్థితులు ఉత్పన్నమైనాయి. జర్మనీ, జపాన్ దేశాలు రెండవ ప్రపంచ యుద్ధానంతరం వేగంగా అభివృద్ధి చెందడం జరిగింది. వినాశనం నుండి అభివృద్ధి సాధన దిశగా ఈ రెండు దేశాలు పరివర్తన చెంద డానికి ప్రధాన కారణం ఆయా దేశాలు అనుసరించిన ఆర్థిక, పారిశ్రామిక, సాంకేతిక విధానాలే కారణం. ఎన్నో ఆర్థిక సంక్షోభాలు ఎదుర్కొంటున్నా నేటికీ అమెరికా డాలర్ విలువ పెరుగుతూనే ఉంది. ప్రపంచాన్ని డాలర్ శాసిస్తూనే ఉంది. 30.5 ట్రిలియన్ల డాలర్లతో అమెరికా ప్రపంచంలో అగ్ర ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతూనే ఉంది. చైనా 19.23 ట్రిలియన్ డాలర్లతో, జర్మనీ 4.74 ట్రిలియన్ల డాలర్లతో, జపాన్ 4.19 ట్రిలియన్ల డాలర్లతో బలమైన ఆర్థిక వ్యవస్థ లను కలిగిఉన్నాయి. ఐ.ఎం.ఎఫ్ అంచనా ప్రకారం జపాన్ 4.186 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను అధిగమించి స్వల్ప వ్యత్యాసంతో ఇండియా 4.187 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో నాల్గవ ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. రాబోయే రెండు మూడేళ్లలో భారత్ జర్మనీని అధిగమించి మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని నీతి ఆయోగ్ అంచనా వేసింది. అయితే భారత్‌లో ప్రజల జీవన ప్రమాణాల స్థాయి ఆశించినంతగా పెరగలేదనే అంచనాలున్నాయి. జపాన్ జనాభా 12కోట్లు, జర్మనీ 8.5 కోట్లు. ఈ రెండు దేశాలు ఎన్నో దశాబ్దాల క్రిందటే అభివృద్ధిబాటలో కొనసాగుతున్నా యి. 140 కోట్ల జనాభా గల భారత దేశం జపాన్, జర్మనీ ఆర్థిక వ్యవస్థలను అధిగమించడంలో ఆశ్చర్యంలేదు. ఎందు కంటే ఇవి భారత్‌తో పోల్చిచూస్తే జనాభా పరంగాను, భూ విస్తీర్ణంలోను చిన్నదేశాలు. అయినప్పటికీ ఈదేశాలుబలమైన పారిశ్రామిక దేశాలుగా ఎదిగాయి. భారత్ కంటే ఎన్నో రెట్లు భూవిస్తీర్ణం కలిగి, తక్కువ జనాభాతో అన్నిరంగాల్లో ముందంజలో ఉండి బలమైన ఆర్థిక వ్యవస్థగా ఉన్న అమెరికా ను ఢీకొట్టడం భారత్‌కు ఇప్పట్లో సాధ్యమయ్యే పని కాదు. భారత దేశం బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే చైనా తో పోటీపడాలి. చైనా మాదిరి క్రమశిక్షణతో అన్ని రంగాల్లో స్వయం స్వావలంభన సాధించగలగాలి. అప్పులను తగ్గించుకోవాలి. ప్రజలపైభారం పడకుండా దేశంలోని అన్నిరాష్ట్రాలు తమ ఆదాయ మార్గాలను పెంచుకోవాలి. అనవసరమైన ఉచిత పథకాలకు స్వస్తి చెప్పాలి. ఇందుకు అన్ని రాజకీయ పక్షాలు అంగీకారం తెలపాలి. అప్పుల భారం తగ్గించుకుని ఆర్థిక వృద్ధి రేటును పెంపొందించుకోవాలి. భారత దేశం అప్పు 192 శాతం పెరిగింది. గతపదేళ్లలో 62లక్షల కోట్ల నుండి 181లక్షల కోట్లకు అప్పుపెరిగిందని 2025 ప్రథమం లో పేర్కొన్నారు. 2026నాటికి 196197 లక్షల కోట్లకు అప్పు చేరుతుందనే అంచనా ఉంది. అయితే కేంద్రం మాత్రం



అప్పుల భారం తగ్గిందని, ఆర్థిక వ్యవస్థ పుంజు కుందని పేర్కొనడంలో గల ఔచిత్యం ఏమిటో తెలియదు. ఐ.ఎమ్.ఎఫ్ అంచనాల ప్రకారం భారత్ అప్పు 212 లక్షల కోట్లు ఉంటుందని అవగతమవుతున్నది. భారత దేశ జి. డి.పిలో 83శాతం అప్పులే ఉండవచ్చని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. అయితే 2026నాటికి భారత్ అప్పు 200 లక్షల కోట్లు ఉంటుందని మరో అంచనాఉంది. భారత ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుందనే ఆనందం అప్పుల కారణంగా ఆవిరైపోతున్నది. డాలర్ విలువ పెరిగిపోతూ భారతీయ రూపాయి వెలవెలపోవడం ఆందోళన కలిగిస్తున్నది. భారతీయ రూపాయితో పోల్చితే అమెరికా డాలర్ 90రూపాయలు దాటడం దేనికి సంకేతం? భారతీయుల ప్రస్తుత తలసరి ఆదాయం 2.4 లక్షలని అనధికార అంచనా. 2026 నాటికి భారతదేశ తలసరి జి.డి.పి 3200 డాలర్లుగా ఉండొచ్చని అంచనా. భారత దేశంలో ప్రతీవ్యక్తి మీద అప్పుభారం 2026 నాటికి 1.4లక్షలు ఉండవచ్చని అంచనా. ప్రభుత్వ అప్పులతో కలిపి దీనిపరిమాణం 2.2లక్షలకు చేరవచ్చు. భారత్ నాలుగవ ఆర్థిక వ్యవస్థగా అవతరించినా ట్రంప్ భారత్‌ను డెడ్ ఎకానమీగా అభివర్ణించడంలో గల ఆంతర్యమేమిటి? భారత్ ఆర్థికవ్యవస్థ ముఖ చిత్రం ఎలా ఉంది అనే నిజంతెలియాలి. దేశంలో హైవేలు పెరిగాయి. ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తున్న మాట వాస్తవం. ప్రపంచ దిగ్గజ కంపెనీలు భారత్‌కు రావడానికి ఎదురుచూస్తున్న సంగతిని కాదనలేము. ఒకప్పుడు భారత్ ను హేళన చేసిన దేశాలు ప్రస్తుతం భారత్ పట్ల సానుకూల దృక్పథం కలిగి ఉండడమే కాకుండా, భారత్‌తో ద్వైపాక్షిక వాణిజ్య సంబం ధాల కోసం ఎదురుచూస్తున్న మాట వాస్తవం. భారత్ జనాభా, యువత దేశానికివరం. అయితే ట్రంప్ భారత్‌పై అక్కసుతో విభేధాలు పెంచుకుంటున్నాడు. ప్రతీకార సుంకా లు పెంచుకుంటూపోతున్నాడు. రష్యాతో స్నేహం వద్దని భారత్‌ను హెచ్చరిస్తున్నాడు. అనేక రకాలుగా బెదిరిస్తున్నాడు. ఉగ్రవాద కార్యకలాపాలతో బెదిరించి, భారత్ చేతిలో చావు దెబ్బతిన్న పాక్ మాత్రం తన ధోరణి మార్చుకోకపోయినా, అమెరికా మాత్రం పాక్‌కు వంతపా డుతూ, ఆదేశానికి సహా యం అందించడానికే ప్రాధాన్యత నిస్తున్నది. ఇజ్రాయిల్ అరాచకత్వాన్ని అమెరికా ప్రోత్స హించింది. ఇరాన్ పై ప్రత్యక్ష దాడికి దిగింది. ఆ తర్వాత క్రమంలో ఇజ్రాయెల్ ఇరాక్‌ల మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. ఉక్రెయిన్‌ను రెచ్చగొట్టి రష్యాపై ఇంతకాలం యుద్ధం కొనసాగించడానికి అమెరికా కారణమైనా, ప్రపంచ దేశాలు అమెరికాను నిందిం చడం లేదు. అమెరికాకు మిత్ర దేశంగా కొనసాగుతున్న భారత్‌ను ప్రస్తుతం ట్రంప్ శత్రువులా చూస్తున్నాడు. డోనాల్డ్ ట్రంప్ చేష్టలను భారత్ ఖండించడంలేదు కదా కనీసం స్పందించ డం కూడాలేదు. ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్‌భారత్‌ను సందర్శించి ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపర చుకోవడమే కాకుండా, ఆయుధ ఒప్పందాలను కూడా కుదు ర్చుకోవడం కూడా జరిగింది. యథాశక్తి అమెరికా తనఅక్కసు వెళ్ళగక్కుతూనే ఉంది. అయినా భారత్‌కు రష్యాతో గల చిరకాల స్నేహాన్ని భారత్ విడనాడలేదు. ట్రంప్ టారిఫ్ యుద్ధాన్ని తట్టుకుంటూనే, అమెరికాకు ఎదురు చెప్పకుం డానే, భారత్ నొప్పించక తానొవ్వక...అనే రీతిలో తన వ్యూహాన్ని నిశ్శబ్దంగా అమలు పరచుకుంటూపోతున్నది. భారత్ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దూసుకుపోతున్నా, అభి వృద్ధి సాధిస్తున్నా, సాధించిన అభివృద్ధి ఫలాలు మధ్యతరగ తికి అందడం లేదనే భావన వ్యాపించింది. కార్పొరేట్లు మరింత కుబేరు లుగా మారుతున్నారన్న అభిప్రాయం సర్వత్రా నెలకొన్నది. భారత్‌లో నేటికీ పేదరికం కొనసాగుతూ నేఉంది. ప్రజలు ఆర్థికంగా బలోపేతమైతేనే నిజమైన అభివృద్ధిసాధించినట్టుగా భావించాలి. అభివృద్ధికి అర్థవంత మైన నిర్వచనం కావాలి. ప్రజలందరూ జీవించడానికి కనీసమౌలిక సదుపాయాలు కావాలి. పరిశుభ్రమైన త్రాగు నీరు, వ్యవసాయానికి సాగునీరు పుష్కలంగా అందుబాటులో ఉండాలి. రైల్వే, రోడ్డు, సదుపాయాలు మరింతగా మెరుగు పడాలి. గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ప్రజలందరికీఉచిత విద్య అందించాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఆకలితో తనువు చాలించే పరిస్థితులు మారాలి. ఉచిత పథకాల వలన ప్రజలపై మోయలేని పన్నుల భారంపడతుండడం సముచి తంకాదు. గతంలో పోల్చిచూస్తే భారత్‌లోఉపాధి అవకాశాలు పెరిగిన మాట వాస్తవం. సర్వీసు రంగం, తయారీ రంగం పుంజుకున్న మాటయథా ర్థం. అయితే నేటికీ భారత్‌ను అభి వృద్ధి చెందుతున్న దేశంగానే పరిగణిస్తున్నారే తప్పఅభివృద్ధి చెందిన దేశంగా భావించడం లేదెందుకు? ఈ పరిస్థితులను బేరీజు వేసుకుని భారత్ తన ఆర్థికపంథాను నిర్ణయించుకోవాలి. దేశంలోని సహజ సంపదను, యువశక్తిని సద్వినియోగం చేసుకుని ప్రపంచ దేశాలకుధీటుగా ఎదగాలి.

# ప్రజావాక్కు



### దీర్ఘకాలిక సవాళ్లు

భూవాతావరణంలో చోటుచేసుకుంటున్న వేగవంతమైన మార్పులు ప్రకృతి విపత్తులను అరుదైన ఘటనలుగా కాకుండా, తరచూ ఎదురయ్యే సాధారణ ప్రమాదాలుగా మార్చేశాయి. ఈఏడాది దక్షిణాసియాలో కురిసిన అసాధారణవర్షాలు, వరదలు థాయిలాండ్, ఇండోనేషియా, శ్రీలంక వంటి దేశాలను తీవ్రంగా దెబ్బతీశాయి. వందలాది ప్రాణ నష్టం సంభవించగా, వేలకుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. ఈ విధ్వంసం, ప్రకృతి పట్ల మనం వ్యవహరించిన నిర్లక్ష్యానికి పర్యవసానమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారతదేశంలో మాత్రంప్రభుత్వయంత్రాంగం అనుభవం, ముందస్తు హెచ్చరికలు, సకాలంలో ప్రజలను తరలించడం, రక్షణ బృందాల సంసిద్ధ వలన ప్రాణ నష్టం కొంత వరకు తగ్గింది. ప్రజల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం ఒక సానుకూల పరిణామం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### విద్యార్థులపై ఒత్తిడి పెంచకండి

ప్రభుత్వ పాఠశాలలు ,జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు నిర్వహించాలి. వాటి నిర్వహణ తీరును చూసి ప్రభుత్వ అనుమతితో, ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ హెచ్చార్లలో నడపబడుతున్న ప్రైవేటు కార్పొరేట్ స్కూల్స్ ప్రభుత్వం విధిస్తున్న మార్గదర్శకాలు విధిగా పాటించాలి. కానీఅందుకు విరుద్ధంగా ఈరోజుల్లో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు తీరును ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలల్లో విద్యార్థిని విద్యార్థుల మీద ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మీద రుద్దాలని ఉన్నతాధికారులు చూడడం సరి అయినది కానే కాదు.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### రైజింగ్ తెలంగాణ

స్థానిక సంస్థలు ఎన్నికలు ఒకరకంగా ప్రభుత్వానికి హెచ్చరికలు పంపుతున్నాయి. ఎంఎల్ఏల ఇలాకాలలో కూడా విపక్షం జెండా ఎగురుతున్న నేపథ్యాలు చూస్తున్నాం. భారత రాష్ట్ర సమితికి మళ్లీ జీవం పోసే దిశగా ఈ ఫలితాలు ఉంటున్నాయి. భారత రాష్ట్ర సమితిని శాసన సభ ఎన్నికలలో ఓడించిన గ్రామీణ ప్రజానీకం ఇప్పుడు అధికార పార్టీకి హెచ్చరికలు పంపుతున్నారు.

- భారత అవినాష్, జనగామ్

### నిజాయితీకి తూట్లు..

ఆంధ్రప్రదేశ్ ఇంటర్ విద్యా వ్యవస్థలో రెగ్యులర్, ఎం.టి.ఎస్, పార్ట్ టైం, కాంట్రాక్ట్, గెస్ట్ అని ఐదు రకాల నియామకాలతో ప్రభుత్వం ద్వారా తరగతులు నడుస్తున్నాయి. అందరు చేసేది పని ఒకటే. కాని వేతనాల వ్యత్యాసం కొండకు కొమ్మకు ఉన్నంత ఉంటుంది. వీరిలోనే అన్నిరకాల ఉన్నత విద్యావంతులున్నప్పటికీ గౌరవ మర్యాదల్లో కూడా చాలా వ్యత్యాసముంటుంది. ఏదో ఒక రూపంలో పని చేయించుకొని పబ్బం గడుపుకొనే ధోరణే తప్ప మానవతా దృక్పథంతో ఆలోచించేవారు లేరు. అంతేకాదు గెస్ట్‌లెక్చరర్ల వంటి కొన్ని నియామకాలు, అనుభవానికి, ఉన్నత విద్యలకు, అవకాశమివ్వాలని ఉన్నతాధికారుల గైడెన్స్ ఉన్నప్పటికీ, ప్రజాప్రతినిధులు సిఫారసు చేసినప్పటికీ లక్ష్యపెట్టక అక్కడి అధికారులు లంచాలు, బంధుప్రీతితో తన జాబులో పనిలా తమకనుకూలురను నియమించుకొని నిజాయితీకి తూట్లు పొడిచారు.

- డి. అప్పలనాయుడు, చీపురుపల్లి

### మాతృభాషలో విద్యకు ప్రాధాన్యమివ్వాలి

భారత విద్యావ్యవస్థలో రోటు లెర్నింగ్ పద్ధతి ఇంకా ప్రబలంగా ఉంది. విద్యార్థులు పాఠ్యాంశాలను కంఠస్థం చేయడంలోనే పరిమితం అవ్వడంతో, వారిఆలోచన శక్తి, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు పరిమితమవుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు సృజనాత్మకత, లేటరల్ థింకింగ్, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి అత్యవసరం. విద్య పరీక్షల మార్కులకు మాత్రమే పరిమితం కాకుండా, విద్యార్థుల మేధో వికాసానికి దోహదపడేలా ఉండాలి. ప్రపంచంలోని ఉత్తమవిద్యా విధానాలు వ్యక్తిత్వ వికాసం, భారత విద్యలో కూడా ఇలాంటి మార్పులు అవసరం. పాఠ్యాంశాల్లో సృజనాత్మక ప్రాజెక్టులు, ఆవిష్కరణాత్మకపనులు, సమస్యల పరిష్కారంపై కార్యకలాపాలుండాలి..

- కె.ఎల్.రామారావు, హైదరాబాద్

### వైద్యులకు సదుపాయాలు కల్పించాలి

వైద్యుడు మనిషి ప్రాణం కాపాడేదేవుడు. ఆ అవకాశం అందరికీ రాదు. వైద్య విద్య తర్వాత ఉన్నత పట్టా పొందిన వారికి సీనియారిటీ, మెరిట్ ప్రకారం వైద్యుల ఖాళీలు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో కూడా ఉండొచ్చు. ఆ పోస్టులకు వారిని నియామకం జరిగినప్పుడు పట్టణ ప్రాంతాల్లో ఉన్న సదుపాయాలు అక్కడ ఉండవు. అక్కడి ప్రజలకు ప్రభుత్వ వైద్యశాలే శరణ్యం. విధి నిర్వహణ ఒక అవకాశంగా తీసుకొని, సేవ చేయాలి.

-బి. మేఘనాధం, విశాఖపట్నం

# పెన్షనర్ల సమస్యలకు ఏదీ పరిష్కారం?

మేకిరి దామోదర్

ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య అనుసంధాన కర్తలుగా మూడు-నాలుగు దశాబ్దాల పాటు అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు పదవీ విరమణ అనంతరం పొందే పెన్షన్ అనేది దానం కాదు చట్టబద్ధ హక్కు. వారి చెమట, శ్రమ, అనుభవం దేశ నిర్మాణానికి పునాది. ఇలాంటి వృద్ధ ఉద్యోగుల కోసం ప్రతి సంవత్సరం డిసెంబర్ 17న జాతీయ పెన్షనర్స్ డే జరుపుకుంటారు. ఇది కేవలం ఒక ఉత్సవం కాదు వారికి గౌరవం, కృతజ్ఞత చాటి చెప్పే రోజు. ఈ సందేశాన్ని గుర్తు చేసుకుంటున్న వేళ, తెలంగాణలో పెన్షనర్లు ఎదుర్కొంటున్న పరిస్థితులు మాత్రం హృదయ విదారకంగా ఉన్నాయి. చెల్లించాల్సిన బకాయిలు శూన్యం. 2024 మార్చి నుంచి ఇప్పటి వరకు సుమారు 16 వేలమంది ఉద్యోగ-ఉపాధ్యాయ పెన్షనర్లకు చట్టబద్ధంగా ఇవ్వాల్సిన రిటైర్మెంట్ బకాయిలు, గ్రాట్యుటీ, కమ్యూటేషన్, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ, సరెండర్ లీవ్, లీవ్ ఎన్‌కాష్‌మెంట్ ఇవన్నీ ఒక్కరూపాయి కూడా విడుదల కాక పోవడం ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. జీవితాంతం క్రమశిక్షణతో సేవ చేసిన ఉద్యోగులకు రిటై ర్మెంట్ రోజునే ఇవ్వాల్సిన మొత్తాన్ని ఎటూ తేల్చకుండా నెలల తరబడి నిలిపి వేయడం అమానవీయం కాదా? ఈ మొత్తాలు గృహం నిర్మించుకోవడానికి, వైద్యచికిత్సకు, అప్పుల చెల్లింపులకు ఉపయోగపడతాయని ఆశించిన వృద్ధులు నేడు అప్పుల దెబ్బకు, ఈఎంఐల ఒత్తిడిలో, అనారోగ్యంతో, మానసిక వేదనతో కుమిలిపోతున్నారు. వృద్ధాప్యంలో ఇలాంటి అవమానకర పరిస్థితి ఎవరికి రాకూడదు. ఆవేదనలో ఒత్తిడి గురైన కారణంగా ఇప్పటి వరకు సుమారు 28మంది పెన్షనర్లు మరణించడం ఈ సమస్య భయంకర తీవ్రతను చూపుతుంది. అయినప్పటికీ



ప్రభుత్వం స్పందించకపోవడం మరణాల కంటే భయంకరమైన విషయం. పెన్షనర్ల జీర్ణించుకోలేకపోతున్నా రు. సేవలో ఉన్నప్పుడు ఉద్యోగుల కోసం పోరాడిన సంఘా లు, నేడు అదే పెన్షనర్ల సమస్యలపై నోరు విప్పకపోవడం ఘోర అవమానం. వారి డిమాండ్లు అధికారిక జాబితాల్లో కూడా లేక పోవడం పెన్షనర్లలో తీవ్ర వేదన కలిగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉద్య మం ఈ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా 2024మార్చి తర్వాత పదవీ విరమణ చేసిన వృద్ధపెన్షనర్లు జిల్లాల వారీగా ఐక్యమై రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ -తెలంగాణ (2024-25) రూపంలో రాష్ట్రస్థాయిలో బకాయిల సాధన సమితిని ఏర్పాటు చేశారు. వైద్య సమస్యలతో, వయస్సుతో బాధపడుతున్నా ప్రజాస్వామ్య పద్ధతిలోఎమ్మెల్యేలు, మంత్రులు, సీఎంఓ వరకు వినతిపత్రాలు సమర్పించారు. వాగ్దానాలకే పరిమితమై, అమలు మాత్రం కనిపించకపోవడం నిరాశ కలిగిస్తోంది. డిసెంబర్ 17 నాడు మనం పెన్షనర్లకు కృతజ్ఞత తెలియజేసే వేళ తెలంగాణలో వేలాదిపెన్షనర్లు తమ హక్కుల కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఉండటం ఎంత దురదృష్టకరం? జాతీయ పెన్షనర్స్‌డే సందేశం స్పష్టం చేస్తుంది. పెన్షన్ భిక్షకాదు హక్కుదేశ నిర్మాణానికి సేవ చేసిన పెద్దలను తల్లిదండ్రుల్లా గౌరవించి వారికి రావాల్సిన బకాయిలను వెంట నే అందించడమే నిజమైన మానవీయ పాలనకు నిదర్శనం. ప్రజాప్రతినిధులు తమ వేతనాలు, అలవెన్సులు నిలిపివేస్తే? ఒకరోజు కూడా తట్టుకోవటం కష్టం. అయితే వేలాది వృద్ధుల రిటైర్మెంట్ బకాయిలను ఆర్థికలోటు పేరుతో నిలిపివేయడం ఎంత వరకు న్యాయం? రెండు మూడు పెన్షన్లు తీసుకునే వారు ఉన్న చోట, ఒక్క పెన్షన్‌కూ నోచుకోని వృద్ధులకు రిటైర్మెంట్ బకాయిలు ఆలస్యం కావడం మానవత్వానికి ప్రశ్న. ప్రజాస్వామ్యంలో చట్టబద్ధంగా ఇవ్వాల్సిన బకాయిలను ఇవ్వ కపో వడం వల్ల పెన్షనర్ల మరణాలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సిన పరిస్థితి నెలకొంటోంది. జాతీయ పెన్షనర్స్ డే సందేశాన్ని గౌరవించాలంటే రిటైర్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి. ప్రభుత్వం మాటలు కాదు? కార్యా చరణ చూపాలి.

# కనురెప్పలే కాటేస్తే కాపెవ్వరు కంటికి!

పూసాల సత్యనారాయణ

ప్రజా ప్రతినిధులే ప్రభుత్వ భూములు ఆక్రమించితే ప్రజలకు రక్షణ సంక్షేమం ఇంకెక్కడా? హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని చెరువులు పార్కులు, లేఅవుట్‌లోని ఖాళీస్థలాలు, ఆటస్థలాలు, నాలాలు, రహదారులు, ఫుట్‌పాత్‌లు, క్రమేణా ఆక్రమణలకు గురై ప్రజానీకానికి నష్టంజరుగుతూఉంటే పాలకులు బాహుబలి సినిమాలా చూస్తున్నారా? రాజకీయాలకు అతీతంగా చెప్పాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేసి 'డేర్‌అండ్ డైనమిక్ లీడర్'అనిపించుకున్నారు. నీతి నిజాయితీగా పనిచేసి రాష్ట్రపతి గ్యాలంటరీ అవార్డ్ తీసుకున్న రంగనాథ్ గారిని హైడ్రా కమిషనర్ నియమించడం హర్షించదగిన విషయం. హైదరాబాద్ ప్రభుత్వ భూములకు రక్షణ కవచంగా పనిచేస్తుందని ప్రసార మాధ్యమాలు చేసే రుజువు చాలదా! రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా 50,000 కోట్లు విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమణదారుల నుండి తిరిగి స్వాధీనం చేసుకోవడం అంటే చరిత్ర తిరిగి రాసినట్లే కదా! ఫిర్యాదులు రాగానేవెంటనే స్పందించి చర్యలు చేపట్టే ఉన్నతాధికారులు జల్లెడ పట్టినా కనబడ్డారా! ఒక్క రంగనాథ్ హైడ్రా కమిషనర్ తప్ప. ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసే వారేకాని ఆదా చేసి ప్రజా సంక్షేమాలకు ఖర్చు పెట్టే పాలకులు ఉంటే ఒట్టు. అప్పులు చేసిగ్యారంటీ పథకాలు కూడా అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు? నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటడానికేనా? తళుకు బెళుకు ఉన్నతాధికారులు ఎంత మంది ఉంటే ఏమి లాభం? కొరడా ఝుళిపించి ప్రభుత్వానికి ఆదాయం తెచ్చి పెట్టడం ఒక్కటే కాదు నీటి కొరత తీర్చుకుంటూ వరద ముప్పు నుండి కాపాడు దృశ్యాలు కొనియాడదగినవికాదా? ప్రకృతిని కొల్లగొట్టే వారే కాని దానికి పాలిచ్చి పెంచిపోషించే వారేరి? రక్షించే వారు ముక్కోటి దేవతలు కాదండోయి! కళ్ళముందు కదలాడే హైడ్రానే నండోయి ! అభివృద్ధి పేర కొండలు కోనలు, నదులు ధ్వంసం చేసేది ఎవరు? భూకంపాలు సునామీ సృష్టించే వారెవ్వరు? ప్రజోపకరమైన పనులు చేస్తుంటే రాజకీయాలకతీతంగా వెన్నుతట్టి ప్రోత్సహించే వారేరి? భారీ వర్షాల్లో వరదలు ముప్పు తప్పించిన ప్రభుత్వాలు ఉన్నాయా! హాల్‌చల్ చేసి సైలెంట్‌గా ఉండే అధికారులే కదా ! అందుకే 'యాదర్థ వాది లోక విరోధి'



అన్నారు. బాల్ లింగంపల్లి, శ్రీనగర్ బస్తీ వాసులు ర్యాలీలుతీసి హైడ్రాకు అభినందనలు తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శించడం హైడ్రా విజయానికి సంకేతమే మరి ! వర్షంపడితే నడుం లోతు నీటిలో బస్తీనీ వరద ముంచెత్తేది. హైడ్రాకు ఫిర్యాదు చేయగానే వరద ముప్పు తప్పించి దశాబ్దాలుగా ఉన్న సమస్యను పరిష్కారం చేసినారని కాలని వాసులు హైడ్రా చర్యలను అభినందనలతో ముంచెత్తి దసరా దీపావళి సంబరాలు చేసుకున్నారే? స్థానిక ప్రజా ప్రతినిధులు వరద కాలువను ఆక్రమించి మళ్లించడం వలన వరదలు ఇంటిలోకి రావడంతో ఇబ్బంది పడ్డామని బాధితులు చెప్పడం స్థానిక నాయకులకు సిగ్గుచేటు కాదా ! హైదరాబాద్ శివారు ప్రాంతంలోని చెరువు కుంటలు, నాలాలు, కబ్జాల నుండి విముక్తి చేయడం ఎవరి తరం? వందల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆక్రమణ భూములను విడిపించి తెలంగాణ కోటి రత్నాల వీణ మీటింది ఎవరు? ఆ ఘనత హైడ్రాకు కాక ఇంకెవ్వరికీ ? భాగ్యనగరానికి చెరువులు, కుంటలు అందమైన అలంకారం ఆకర్షణీయం కాదా ? గండిపేట మండలం మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఉన్న 1600 గజాల స్థలంలోని పార్కును ఆక్రమణ నుండి విముక్తి చేయిస్తే స్థానికుల కళ్లలో ఆనందం వెల్లివిరియలేదా ? ఆక్రమణ దారుల గుండెల్లో రైళ్లు పరుగులు తీయించింది హైడ్రానే కదా! ర్యాలీలు ప్రదర్శనలతో హైడ్రా పై దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టింది ప్రజలే కదా ? చెరువులు, కుంటలు, కబ్జా చేసుకొని వ్యాపారం చేసే బడా బాబులు వరద ముంపునకు కారణం కాదా ?వారిని దేశద్రోహులు అనవచ్చా ! భారత శిక్షా స్మృతి ప్రకారం ఏ నేరం కింద పరిగణించవచ్చు? కఠిన శిక్షలకు దుబాయ్‌లోని రాజుల వద్దనేర్చుకోవాలి. పేదలు మాత్రం బఫర్ జోన్‌లోనే గుడిసెలు వేసుకొని చెరువులను ఏడిపించడం ఎందుకు? వారికి మద్దతుగా రాజకీయ నాటకాలుచేసే పార్టీలు మాత్రం అధికారంలో ఉన్నప్పుడు చేసిన నిర్వాకంఏమి? బతుకమ్మకుంట, తమ్మిడి కుంట, నల్లచెరువు, సున్నం చెరువులకు జీవంపోసి పూర్వవైభవానికి దారులు చూపింది 'హైదరాబాద్ డిసాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీకాదా ? చెరువు ,కుంటలు నిండు కుండాలా ఉండాలి. బతుకమ్మ బోనాల పండుగలు మత్తడి దుంకాలి. దీపావళి దసరాలు గుస్సాడి నాట్యం చెయ్యాలి. రంజాన్, క్రిస్టమస్ ప్రార్థనలు ఆకాశంలో మార్మోగాలి. మూసినదీ మురుగు వాసన లేక మురిసి మురిసి పోవాలి. హైడ్రా అంటే అభయహస్తమే నండోయి! హై డ్రామా మాత్రం కాదండోయ్ !

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## ఐదో రోజుకు చేరిన ప్రభాకర్‌రావు విచారణ

### కొత్త విషయాలపై నోరు మెదపని ఎస్ఐబి మాజీ బాస్

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి నిందితుడుగా వుండి పోలీసు కస్టడీలో వున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభా కర్ రావు విచారణ మంగళవారం నాడు ఐదవ రోజుకు చేరింది. గత శుక్రవారం నాడు ఆయన సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును విచారిస్తు న్న సిట్ ఎసిపి, జూబ్లీహిల్స్ ఎసిపి వెంకటగిరి ఎదుట లొంగిపోవడం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన ఇదే పోలీసు స్టేషన్‌లో కస్టడీలో వుండడం విదితమే. కాగా ఐదు రోజులుగా సాగుతున్న ప్రభాకర్ రావు విచారణలో పోలీసులకు ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించలేదని తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ఎక్కడా అక్రమాలు జరగలేదని, అంతా చట్ట ప్రకారం జరిగిందని పదే పదే చెబుతున్న ప్రభాకర్ రావు ఎదుట అక్రమాలకు సంబంధించి న ఆధారాలు వుంచినా ఏమీ మాట్లాడడం లేదని తెలిసింది. మొదట ప్రభాకర్ రావు విచారణను శాంతి భద్రతల జాయింట్ పోలీసు కమిషనర్ తఫ్సీ ర్ ఇక్బాల్ పర్యవేక్షించారు. ఆ తరువాత విచారణ బాధ్యతలను ఎసిపి వెంకటగిరి ఆయన బృందం చూడసాగింది. ప్రభాకర్ రావు కస్టడీ విచారణ గురువారంతో ముగియనుండడంతో ఈలోపు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి ఆయన నుంచి కీలక సమాచారం రాబట్టాలని పోలీసులు భావిస్తున్నా రు. గురువారం లేదా శుక్రవారం నాడు ప్రభాకర్ రావు విచారణకు సంబంధించిన వివరాలను పోలీసులు సుప్రీం కోర్టుకు అందించాల్సి వుంది. దీని తరువాత సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఆయనపై తదుపరి చర్యలను తీసుకోవాల్సి వుంది. ఐదు రోజులుగా సాగుతున్న విచారణలో తన పై అధి కారులతో పాటు నాటి బాస్‌ల ఆదేశాలు తాను పాటించానని మాత్రమే ప్రభాకర్ రావు చెబుతుండడంతో దీని ఆధారంగా అప్పట్లో కీలక స్థానాల్లో వున్న వారిని విచారించేందుకు సిట్ రెడీ అవుతుందని తెలిసింది. ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు వెల్లడించే వీలుంది.



సాలార్‌జంగ్ మ్యూజియంలోని ఫౌండర్స్ గ్యాలరీని తిలకిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

## సాలార్‌జంగ్ మ్యూజియంలో ఫౌండర్స్ గ్యాలరీని ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (చార్మినార్), డిసెంబరు 16, ప్రభాతవార్త :** సాలార్‌జంగ్ మ్యూజియం అద్భుతమైన కళాఖండాలకు నిలయమని గవర్నర్, సాలార్‌జంగ్ మ్యూజియం బోర్డు చైర్మన్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. సాలార్‌జంగ్ మ్యూజియం 74వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మ్యూజియంలో ఏర్పాటు చేసిన ఫౌండర్స్ గ్యాలరీని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఫౌండర్స్ గ్యాలరీలో ఉన్న సుందరమైన కళాఖండాలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాలార్‌జంగ్ మ్యూజియంకు గొప్ప పేరుందని తెలిపారు. సాలార్‌జంగ్ మ్యూజియం అభివృద్ధి కోసం అందరూ కలిసి పని చేయాలని ఆయన తెలియజేశారు. ప్రథమ, రెండవ, మూడవ సాలార్‌జంగ్‌లు దేశ, విదేశాలు నుంచి సేకరించిన కళాఖండాలు ఫౌండర్స్ గ్యాలరీలో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో సాలార్‌జంగ్ మ్యూజియం బోర్డు సభ్యులు, నవాబ్ ఎత్తెరాం అలీఖాన్, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ అకౌంటెంట్ జనరల్ చందా పండిత్, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, సాలార్‌జంగ్ మ్యూజియం బోర్డు సభ్యులు ప్రొఫెసర్ కుమార్ మొలుగారం, సాలార్‌జంగ్ మ్యూజియం డైరెక్టర్ ఫ్రాంచీస్ ప్రియాంక, సాలార్‌జంగ్ మ్యూజియం కీపర్ నాయక్, మాజీ కీపర్ కుసుం, బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రితో పాటు పలువురు పాల్గొన్నారు. కాగా సాలార్‌జంగ్ మ్యూజియం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి మ్యూజియంలోని ఆడిటోరియంలో నర్తకి టి. రెడ్డి లక్ష్మీ ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఎంతోగానో ఆకట్టుకుంది.

## గాయకులను కాపాడుకోవాలి

### వారికి ప్రాంతం, మతం, కులం ఏమీ ఉండవు

### మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 16:** గాయకులకు ప్రాంతం, మతం, కులం అనేవి ఏమీ ఉండవని, వారిని ప్రాంతాలకు పరిమితం చేయవద్దని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో గంటశాల విగ్రహం పక్కనే బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. మంగళవారం సాయంత్రం ఘంటసాల గారి 105 జయంతి సందర్భంగా త్యాగరాజ గానసభలో "ఘంటసాల అమృత స్వర ఝరి " కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగు భాష ఉన్నంత కాలం , సంగీత ప్రేక్షకులు ఉన్నంత కాలం గంటశాల మనలో ఉంటారని పేర్కొన్నారు. ఆనాడు నిజాం సర్కార్‌ను ఎదురించే పోరాటంలో భారత స్వాతంత్ర పోరాటంలో మన తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో పాటలు ప్రధాన పాత్రను పోషించాయన్నారు. పాటకు ఉన్న శక్తి తుపాకీకి, తుపాకీ గుండుకు కూడా ఉండని, పాటలను, గాయకులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

# 'ఉపాధి హామీ' పేరు మార్పుపై రభస

### పథకం రద్దుకు ప్రభుత్వం కుట్ర

### మండిపడ్డ విపక్షాలు.. ఆందోళన

### బిల్లు ప్రతులు చించివేత, నిరసన

### స్థాయీసంఘానికి పంపాలని డిమాండ్

### లోక్‌సభ నుంచి విపక్ష సభ్యులు వాకౌట్

### పార్లమెంట్ వెలుపల ప్రతిపక్షాల ధర్నా

### పేదల వ్యతిరేక బిల్లు: రాహుల్‌గాంధీ




**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో వికసిత్ భారత్ రోజ్‌గార్ మరియు అజీవిక హామీ మిషన్ (గ్రామీణ్) బిల్లు 2025ను కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించడంపై ప్రతి పక్షాలు మండిపడ్డాయి. మంగళవారం లోక్‌సభలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులు జోక్యం చేసుకుని దాదాపు రెండు దశాబ్దాలుగా సంక్షేమంలో ఓ మైలురాయిగా నిలిచిన ఎంజిఎన్ఆర్ ఇజిఏ పేరును తొలగించడం వెనుక ఉన్న ఉద్దేశాలేమిటో చెప్పాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ నేతృత్వంలో విపక్ష సభ్యులు కేంద్రం తీరుపై విమర్శలు గుప్పించారు. కొత్త బిల్లు సమాజంలోని పేద వర్గాలకు 100 రోజుల ఉపాధి హామీని బలహీనపరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీర్ఘకాలంగా అమల్లో ఉన్న పథకాలకు పేర్లు మార్చడంపై కేంద్రానికి ఉన్న వ్యామోహాన్ని ఆమె ప్రశ్నించారు. బిల్లును పార్లమెంటరీ స్థాయి సంఘానికి పంపాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడుతూ, మోదీ ప్రభుత్వం ఎంజిఎన్ఆర్ఇజిఏను రద్దు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపఇంచారు. ఇది మహాత్మాగాంధీని అవమానించడమే నన్నారు. నరగామీణ పేదల హక్కులను నాశనం చేయడానికి ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని దుయ్యబట్టారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీకి మహాత్మాగాంధీ ఆలోచనలు, ఆర్థికంగా బలహీన వర్గాల హక్కుల పట్ల తీవ్ర అసహ్యం ఉందని తీవ్ర ఆరోపణలు చేశారు. గ్రామ స్వరాజ్ అనే గాంధీ దార్శనికతకు ఎంజిఎన్ఆర్ఇజిఏ సజీవ స్వరూపంగా రాహుల్ అభివర్ణించారు. ఈ పథకం లక్షలాది మంది గ్రామీణులకు జీవనాధారంగా పనిచేసిందని, కొవిడ్-19 సంక్షోభ సమయంలో కీలక ఆర్థిక భద్రతా వలయంగా పనిచేసిందని పేర్కొన్నారు. లోక్‌సభ నుంచి వాకౌట్ చేసి పార్లమెంట్ ప్రాంగణంలో విపక్షాలు నిరసనలు వ్యక్తం చేశాయి.

మహాత్మా గాంధీ పేరు తొలగింపుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ అభ్యంతరం తెలిపారు. నూతన బిల్లు ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరుస్తుందని వ్యాఖ్యానిం చారు. వెంటనే దీనిని ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. "ప్రభుత్వం పేర్లు మార్చడంలో నిమగ్నమై ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఇది అనవసరమైన ఖర్చుకు దారితీస్తుంది. ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరు పెట్టారు. ఆయన జాతిపిత. ఇప్పుడు పేరును మార్చడం లేదా దానిని తొలగించడం ఆయనను అగౌరవపరచడమే అవుతంది. ఎంజీనరేగాను ఆమోదించేటప్పుడు ఒక్క జాతీయ పార్టీ కూడా దీనిని వ్యతిరేకించలేదు. ఇది అందరి సమ్మతితో రూపొం దించింది. అలాగే ఉపాధిని 100 నుంచి 125 రోజులకు పెంచుతామని ప్రతిపాదన కూడా తప్పుదారి పట్టించేది. పైకి చూస్తే వారు పనిదినాలను పెంచుతు న్నట్లు కనిపిస్తోంది. కానీ జాగ్రత్తగా గమనిస్తే ఈ పథకం ముగిసిపోవచ్చు" అని ప్రియాంక గాంధీ ఆరోపించారు. అలాగేఈ పథకం నిధులను కేంద్రం అందించే వాటాను చాలా రాష్ట్రాలకు 60 శాతాన్ని తగ్గించాలని ప్రియాంక గాంధీ ఎత్తిచూపారు. గతంలో గ్రామ పంచాయితీలు ఈ పథకం కింద పని చేయించేవని, కొత్త బిల్లుతో ఆ హక్కులను దూరం చేస్తుంది. ఎవరి ఇష్టానుసారంగానో బిల్లులను ఆమోదిం చుకుంటామంటే కుదరదు. ఈ బిల్లును తక్షణమే కేంద్రం ఉపసంహరించుకోవాలని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు.

మరోవైపు ఈ బిల్లును కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ కూడా వ్యతిరేకించారు. ఈ పథకానికి గాంధీ పేరును తొలగిం చడం అనైతికమని పేర్కొన్నారు. అంతేగాక, రాముడి పేరును అపవిత్రం చేయొద్దంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎంజీనరేగా పేరు మార్చి, కేంద్రం కొత్తగా జీ రామ్ జీ బిల్లు తీసుకు రావడంపై జరుగుతున్న వివాదం దురదృష్టకరమని అన్నారు. గ్రామ స్వరాజ్ సిద్ధాంతాలు, రామరాజ్య ఆదర్శాలు ఎన్నటికీ ఒకదానితో ఒకటి పోటీపడేవి కాదని పేర్కొన్నారు. గాంధీజీ దృక్పథానికి అవి రెండు మూల స్తంభాల్లాంటి వని తెలిపారు. ఇప్పుడు పథకానికి పేరు మార్చడం అంటే ఆయన ఆదర్శాలను విస్మరించినట్లే అవుతుందని ఆరోపించారు. ఆయన వారసత్వాన్ని అగౌరపర్చే ప్రయత్నం చేయొద్దని శశి థరూర్ తెలిపారు.

## బంగ్లా, భారత్‌లో సాయుధ వీరులకు ఘననివాళులు



**ఢాకా/న్యూఢిల్లీ, డిసెంబరు 16:** బంగ్లాదేశ్ ఆవిర్భావానికి నాందిపలికిన 1971 విముక్తి పోరాటంలో సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయ్‌దివస్ వేడుకలను పొరుగుననే ఉన్న బంగ్లాదేశ్, భారత్‌లలో కూడా మంగళవారం జరిగాయి. విజయ్ దివస్ సందర్భంగా ఢాకాలోని సావర్ జాతీయ స్థూపం వద్ద అధ్యక్షుడు ముహ్మద్ షహబుద్దీన్ నివాళులర్పించగా తాత్కాలిక ప్రభుత్వ కేర్‌టేకర్ మహ్మద్‌యూనస్ కూడా అక్కడ ఇతర ప్రముఖులతో కలిసి వెళ్లి అమరులకు నివాళులర్పించారు. ఢాకాలోని జాతీయ, సామాజిక సాంస్కృతిక వృత్తినిపుణులు ప్రముఖులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 31 గన్‌సెల్యూట్‌సైతం నిర్వహించారు. విజయ్ దివస్ సందర్భంగా ఆనాటి పోరాటంలో అమరులైన సాయుధ వీరులను ఎప్పటికీ మరిచిపోలేమని అధ్యక్షుడు ఈసందర్భంగా పేర్కొన్నారు.

విముక్తిపోరాటంలో పాల్గొన్న యుద్ధవీరులను ఇప్పటికీ విక్టరీడే వేడుకల్లో బంగ్లా సన్మానిస్తోంది. ఇటు భారత్‌లో కూడా 54వ విజయ్‌దివస్ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. విదేశీపర్యటనలో ఉన్న ప్రధానిమోడీ సోషల్ మీడియాలో అమర వీరులకు నివాళి అర్పిస్తూ విముక్తిపోరాటం చరిత్రలో గర్వించదగిన క్షణాలని అన్నారు. భారత సైనికుల అచంచలమైన సంకల్పం, నిస్వార్థసేవలే దేశాన్ని రక్షించాయని, ఈ విజయం భావితరాలకు స్ఫూర్తిని అందిస్తుందని ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈ సందర్భంగా సాయుధ దళాలకు నివాళుల ర్పించారు. 1971లో మన దేశానికి విజయం అం దించిన సైనికులకు దేశం కృతజ్ఞతతో నమస్క రిస్తోందన్నారు. ఈ విజయం భారత్ వ్యూహాత్మక సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని, మన సైనికుల శౌర్యం, క్రమశిక్షణ, పోరాట స్ఫూర్తి, జాతీయ సంకల్పాన్ని బలోపేతం చేస్తున్నా యన్నారు. 1971 డిసెంబరు 3నుంచి డిసెంబరు 16 వరకూ భారత్ పాక్‌లమధ్య జరిగిన యుద్ధంలో తూర్పుపాకిస్తాన్‌నుంచి వేరుపడి బంగ్లాదేశ్ ఆవిర్భవించింది.

ఈ పోరులో భారత దళాలు అద్భుత విజయం సాధించాయి. ప్రపంచ చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచింది. యుద్ధంలో పాక్ లెఫ్టినెంట్‌జనరల్ ఎఎకె నియాజీ ఢాకాలో లొంగిపోవడంతో డిసెంబరు 16న విజయ్‌దివస్‌గా ప్రకటించారు. అదేరోజు 93వేలమందికిపైగా పాక్‌సైనికులు యుద్ధఖైదీలుగా పట్టుబడ్డారు.

## మహాత్మాగాంధీ పేరు తొలగించడంపై నేడు, 28న నిరసనలు

### పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 16,ప్రభాతవార్త:** జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను గ్రామీణ ప్రజలకు తెలియజేయాలని, ఉపాధిహామి పథకంను రద్దుచేసేందుకు యత్నం జరుగుతోందని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. మహాత్మగాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ ఈనెల 17, 28 తెలంగాణ వ్యాప్తంగా ఆందోళనలు జరుపాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి భరోసా ఇచ్చే జాతీయ ఉపాధిహామి పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ ఎఐసిసి పిలుపు మేరకు బుధవారం 17న అన్ని జిల్లా కేంద్రాలలో మహాత్మా గాంధీ చిత్ర పటాలతో నిరసన కార్యక్రమాలు చేపట్టాలనీ ఆయన కోరారు. జాతీయ ఉపాధిహామి పథకంను గ్రామీణల ఉపాధి భరోసాకు అనేక మంది మేధావులతో చర్చించి ఎన్నో ఉద్యమాల ఫలితంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో తీసుకొచ్చి అమలు చేస్తున్నదని ఆయన చరిత్రను గుర్తుచేసుకొన్నారు. ఉపాధి హామీపథకాన్ని నీరు గార్చేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రలో భాగంగానే పేరు మార్పుతో తొలి అడుగువేశారని మహేష్ కుమార్ గౌడ్ దుయ్యబట్టారు. ఉపాధి హామీ పథకం అమలు బాధ్యతల నుంచి కేంద్రం పక్కకు జరగాలని కుట్ర చేస్తుందని జోస్యం చెప్పారు.

## నాగారం భూములపై పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు

### ఐఎఎస్, ఐపిఎస్ అధికారులకు ఊరట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 16:** నాగారం భూముల వివాదానికి సంబంధించి బిర్ల మల్లేష్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రాథమిక దశలోనే కొట్టివేసింది. ఈ కేసులో ఇప్పటికే హైకోర్టు ఇచ్చిన తీర్పునే సుప్రీంకోర్టు సమర్థించింది. నాగారం ప్రాంతంలోని భూములను భూధాన్ ల్యాండ్స్‌గా పేర్కొంటూ ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కొనుగోలు చేసిన భూము లపై బిర్ల మల్లేష్ వివాదం సృష్టించారు. ఈ నేపథ్యంలో మల్లేష్ ముందుగా హైకోర్టును ఆశ్రయించగా ఐఎఎస్, ఐపిఎస్ అధికారులకు అనుకూలంగా హైకోర్టు తీర్పు వెలువరించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ మల్లేష్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఆ పిటిషన్‌లో తగిన ఆధారాలు లేవని భావించిన సుప్రీంకోర్టు విచారణకు కూడా అర్హత లేదని పేర్కొంటూ పిటిషన్‌ను పిటిషన్ స్థాయిలోనే కొట్టివేసింది. దీంతో నాగారం భూముల వివాదంలో హైకోర్టు తీర్పే తుది నిర్ణయంగా నిలిచినట్లైంది. సుప్రీంకోర్టు కూడా అదే తీర్పును సమర్థించడంతో బిర్ల మల్లేష్‌కు ఈ కేసులో ఎదురుదెబ్బ తగిలినట్లైంది. అంతకుముందు నాగారం భూముల వివాదానికి సంబంధించి బిర్ల మల్లేష్ తెలంగాణ హైకోర్టులో ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన సంగతి తెలిసిందే.

## కెనడా బయట పుట్టిన పిల్లలకు దేశ పౌరసత్వం!

**టొరంటో, డిసెంబరు 16:** పౌరసత్వానికి సంబంధించి కెనడా ప్రభుత్వ నిబంధనల్లో కీలక మార్పులుచేసింది. కెనడా బయట జన్మించిన కెనడియన్ల పిల్లలకు కెనడా పౌరసత్వం కల్పించేందుకు వెసులుబాటు ఇచ్చింది. తల్లితండ్రులు కచ్చితంగా మూడు సంవత్సరాలపాటు కెనడాలో ఉండాలన్న నిబంధన విధించింది. ఈ పౌరసత్వ చట్టంలో తీసుకొచ్చిన మార్పులు వెంటనే అమలులోకి తెచ్చింది. ఈ సంస్కరణతో అనేక మంది భారతీయ కుటుంబాలకుప్రయోజనం చేకూరనున్నది. 2025 డిసెంబరు 15వ తేదీ లేదా అంతకుముందు జన్మించిన పాత నియమాల వల్ల పౌరసత్వం లభించని పౌరులు కెనడియన్లుగా ఇపుడు గుర్తింపు తెచ్చుకోగలుగుతారు.

## తలసరి ఆదాయంలో అగ్రస్థానానికి తెలంగాణ

### దేశంలో ఢిల్లీ తర్వాత రెండో ప్లేస్‌కు చేరిక

### రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 3,87,623

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** తలసరి ఆదాయంలో దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం ముందుకు దూసుకుపోతోంది. పారిశ్రామి కాభివృద్ధి సాధించిన రాష్ట్రాల కన్నా తెలంగాణ ముందుంది. దీంతో తలసరి ఆదాయంలో దేశంలోనే రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజా హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్ 2024-25 ప్రకారం, తలసరి ఆదాయం పరంగా తెలంగాణ దేశంలోని ఢిల్లీ తర్వాత రెండో స్థానం సాధించిన రాష్ట్రంగా అవతరించింది. రూ.3,87,623 తలసరి ఆదాయంతో రాష్ట్రం వృద్ధి సాధించింది. కర్ణాటక, తమిళనాడు, హర్యానా, మహారాష్ట్ర, కేరళతో సహా అనేక పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాల కంటే తెలంగాణ ముందుంది. ఇది రాష్ట్ర బలమైన ఆర్థిక వేగాన్ని నొక్కి చెబుతుంది. డాలర్ల పరంగా, తెలంగాణ తలసరి ఆదాయం 4,295 వద్ద ఉంది, ఇది జాతీయ తలసరి ఆదాయం 2,777 (డాలర్లు) కంటే ఎక్కువ. ప్రపంచ బ్యాంకు ఆదాయ వర్గీకరణ ప్రకారం ఇది ఎగువ మధ్యతరగతి ( 4,496 నుండి 13,935 డాలర్లు )కి చేరుకునే అంచున ఉంది. ప్రధాన రాష్ట్రాలలో, తెలంగాణ రూ.3,80,906తో కర్ణాటక కంటే ముందుంది. తమిళనాడు రూ.3,61,619తో, హర్యానా రూ.3,53,182తో, మహారాష్ట్ర రూ.3,09,340తో, కేరళ రూ. 3,08,338తో ముందంజలో ఉంది. అయితే, చిన్న రాష్ట్రంగా వర్గీకరించబడిన ఢిల్లీ రూ.4,93,024తో దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం నమోదు చేసింది.



## ఐదు బిలియన్ డాలర్లకు భారత్ జోర్డాన్‌ల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం

### పునరుత్పత్తి ఇంధనం, సాంస్కృతికరంగం, నీటినిర్వహణల్లో ఒప్పందాలు

**అమ్మాన్, డిసెంబరు 16:** భారత్‌జోర్డాన్ దేశాలమధ్య మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 5 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకోవాలని ప్రధాని మోడీ ప్రతిపాదించారు. భారత్ యూపీఐతో జోర్డాన్ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను అనుసంధానించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య పునరుత్పాదక ఇంధనం, సాంస్కృతిక రంగం, నీటి నిర్వహణ వంటి పలు కీలక అంశాలపై అవగాహన ఒప్పందాలు కుదిరాయి. భారత ప్రధాని నరేంద్ర మోడీ తన రెండు రోజుల జోర్డాన్ పర్యటనను విజయవంతంగా ముగించుకున్నారు. మంగళవారం ఆయన తదుపరి విడత పర్యటనలో భాగంగా ఇథియోపియాకు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా జోర్డాన్ యువరాజు అల్‌హుస్సేన్ బిన్ అబ్దుల్లా2 గౌరవ సూచకంగా విమానాశ్రయానికి వచ్చి ప్రధాని మోదీకి స్వయంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు, జోర్డాన్ యువరాజు స్వయంగా కారు నడుపుతూ ప్రధాని మోదీని అమ్మాన్‌లోని జోర్డాన్ మ్యూజియానికి తీసుకెళ్లడం విశేషం. అక్కడ యువరాణి సుమయా బింట్ ఎల్ హసన్ వారికి మ్యూజియం విశేషాలను వివరించారు. భారత్ జోర్డాన్ బిజినెస్ ఫోరంలోనూ ప్రధాని పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ జోర్డాన్ రాజు అబ్దుల్లా2తో సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు.

## కొండగట్టు అంజన్న ఆలయానికి అటవీ శాఖ నోటీసుపై రాంచందర్‌రావు ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 16:** కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి అటవీ శాఖ షోకాజ్ నోటీసు జారీ చేయడం పట్ల బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన, సనాతన ధర్మానికి ప్రతీక అయిన కొండగట్టు అంజన్న ఆలయంపై ఈ తరహా చర్యలు హిందూ భక్తుల విశ్వాసాలపై దాడిగా భావిస్తున్నామని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయానికి, ఆలయ ఆవరణలో ఆరు ఎకరాల భూమి పరిమితి అంటూ కొత్త వాదనను తీసుకుని రావడం భక్తులకు బాధను కలిగిస్తున్నదని ఆయన తెలిపారు. అటవీ శాఖ చెబుతున్న ఆరు ఎకరాల భూమిలోనే భక్తులకు అత్యంత అవసరమైన అన్నదాన సత్రం, పబ్లిక్ టాయిలెట్స్, వాటర్ ప్లాంట్, ఆగమ పాఠశాల, వేద విద్యార్థుల వసతి గృహం, భోజన శాల వంటి కీలక మౌలిక సదుపాయాలు ఉన్నాయని ఆయన తెలిపారు. మరోవైపు దేవాదాయ శాఖ కూడా అటవీ శాఖకు నోటీసు ఇచ్చిందని ఆయన తెలిపారు. పభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని భక్తుల విశ్వాసాలు, ధార్మిక సంప్రదాయాలు, పేద భక్తుల ఇబ్బందులు, ప్రజల సౌకర్యాలకు ప్రథమ ప్రాధాన్యతనిచ్చి ఈ వివాదానికి శాశ్వత పరిష్కా రం చూపించాలని రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. గిరి ప్రదక్షి ణ, వాహన పూజలు, పార్కింగ్ వంటి అంశాల వల్ల భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో దేవాదాయ శాఖ అభ్యంతరం తెలుపుతున్నప్పటికీ అటవీ శాఖ నోటీసు జారీ చేయడం అనవసర ఉద్రిక్తతలకు దారి తీస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# పోలవరం-నల్లమల సాగర్‌పై సుప్రీంకు తెలంగాణ

### ప్రాజెక్టుపై స్టే విధించాలని వినతి

### రాష్ట్ర ప్రభుత్వం తరపున అభిషేక్ మనుసింఘ్వీ వాదనలు

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** పోలవరం - నల్లమలసాగర్ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం మంగళవారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టుపై స్టే విధించాలని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును అర్థించింది. తెలంగాణకు గోదావరి, కృష్ణా నదుల నుంచి రావాల్సిన నీటి వాటా తీవ్రంగా తగ్గిపోతుందనీ, సాగు, తాగునీటి అవసరాలుతీర్చుకోలేని పరిస్థితి పొంచి ఉందని తెలంగాణ ప్రభుత్వం భయాందోళనలు వ్యక్తం చేసింది. బచావత్ ట్రిబ్యునల్ భిన్నంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించే ప్రయత్నం చేస్తున్నారంటూ పిటిషన్ దాఖలు చేసింది. ఆర్టికల్ 32 అనుసరించి రాష్ట్ర ప్రజల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించే అంశంగా పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పాటు సంబంధిత సంస్థలపై రిట్ పిటిషన్ వేసింది. ఏలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న నలమలసాగర్ ప్రాజెక్టు డిపిఆర్ తయారీ, టెండర్ల ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ అవార్డు అనుసరించి పోలవరం ప్రాజెక్టు ద్వారా కేవలం 80 టిఎంసిల నీటిని మాత్రమే కృష్ణా బేసిన్‌లో వినియోగించుకోవడానికి అనుమతించారని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంలో వేసిన పిటిషన్‌లో వివరించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీటిని పరిగణలోకి తీసుకోకుండా కృష్ణాబెసిన్ అవతలి బేసిన్‌కు కూడా నీటి అవసరాలు తీర్చుకొనేలా అదనంగా 200 నుంచి 300 టిఎంసి నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమలసాగర్‌కు తరలించేందుకు ప్రాజెక్టును చేపడుతోందని పిటిషన్‌లో స్పష్టం చేసింది. గతంలో పోలవరం-బనకచర్లగా ఈ ప్రాజెక్టును తెరపైకి తెచ్చి అర్థంతరంగా మానుకొందని ఇప్పుడు పేరు మార్చి కొంత డిజైన్ మార్చి మళ్ళీ నీటి చౌర్యం చేయడానికి ఎత్తులు వేస్తున్నారని దుయ్యబట్టారు.

కేంద్ర జల సంఘం, గోదావరి నది నిర్వహణ మండలి, పర్యావరణ మంత్రిత్వశాఖల నుంచి అవసరమైన అనుమతులు లేకుండానే ప్రాజెక్టు పనులు చేపడుతున్నారని తెలంగాణ ఆరోపించింది. సిడబ్ల్యుసి ఇన్‌ప్రిన్సిపల్ అనుమతి లేకపోయినా డిపిఆర్‌తయారీ, టెండర్ల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం చట్ట విరుద్ధమని పిటిషన్‌లో తెలంగాణ తరుపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వివరించారు. నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అభిషేక్ మను సింఘ్వీతో సమావేశమై తెలంగాణ తరుపున వాదించాల్సిన అంశాలపై తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు స్థానంలో తాజాగా తెరపైకి తీసుకొచ్చిన పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుతో పోలవరం నుంచి బొల్లాపల్లి జలాశయానికి గోదావరి నీళ్లు తీసుకెళ్లి అక్కడి నుంచి వెలిగొండ ప్రాజెక్టులో భాగమైన నల్లమల సాగర్ జలాశయానికి తరలిస్తారు. దీని కోసం డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారీకి గత నవంబర్ 27వ తేదీన టెండర్లకు ప్రకటన వెలువడింది. అదే సందర్భంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు డిపిఆర్ తయారీకి గత అక్టోబర్ 29వ తేదీన పిలవగా వచ్చిన టెండర్లను రద్దు చేశారు. కృష్ణానదిపై ఎగువ ప్రాజెక్టుల కారణంగా నీళ్ల సరిగా రావట్లేదనీ, ఇదే సందర్భంలో ప్రతి ఏటా వర్షాకాలంలో సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి వరద జలాలను రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు తరలించేందుకు పోలవరం -బనకచర్ల ప్రాజెక్టును నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏడాదిన్నర కిందట నిర్ణయించింది. రాయలసీమలోని 80 లక్షల మందికి తాగునీటితో పాటు కొత్తగా మూడు లక్షల హెక్టార్ల ఆయకట్టుకు నీరందించడం, నాగార్జునసాగర్ కుడి కాలువ, వెలిగొండ, తెలుగు గంగ, గాలేరు నగరి, కేసీ కెనాల్ కింద 22 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యంతో సుమారు 80 వేల కోట్లకు పైగా ఖర్చు అవుతుందంటూ ఈ ప్రాజెక్టును చంద్రబాబు ప్రతిపాదించారు. బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి మొదటి రెండు దశలను యథాతథంగానే ఉంచి మూడో దశలోనే మార్పులు చేస్తున్నారు. మూడో దశలో గతంలో అనుకున్నట్లు పల్నాడు జిల్లాలోనిబొల్లాపల్లి జలాశయం నుంచి కర్నూలు జిల్లాలోని బనకచర్ల వరకు కాకుండా బొల్లాపల్లి నుంచి ప్రకాశం జిల్లాలో ఉన్న నల్లమలసాగర్ జలాశయం వరకు మాత్రమే నీళ్లను తరలిస్తారు.

తాజాగా ప్రతిపాదించిన ఈ మూడో దశ కోసం దాదాపు రూ.9,000 కోట్లు ఖర్చవుతుందని లెక్క వేస్తున్నారు. పోలవరం నల్లమలసాగర్ ప్రాజెక్టు మూడు దశలు కలిపి నిర్మాణానికి రూ.58 వేల కోట్లు ఖర్చు అవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసింది. మొదట్లో భావించిన మూడు సెగ్మెంట్లలోనే పనులు చేయనున్నారు. మూడో సెగ్మెంట్‌లో గతంలో అనుకున్నట్లు బొల్లాపల్లి జలాశయం నుంచి బనకచర్ల వరకు కాకుండా బొల్లాపల్లి నుంచి నల్లమలసాగర్ జలాశయం వరకే అది పరిమితం కానుంది. గతంలో బనకచర్ల ప్రాజెక్టుకు అయ్యే ఖర్చును రూ.81,900 కోట్లుగా అంచనా వేయగా, ఇప్పుడు సుమారు రూ.27 వేల కోట్ల ఖర్చు తగ్గుతుందని భావిస్తున్నారు. బొల్లాపల్లి జలాశయానికి నీళ్లు తీసుకెళ్లి అక్కడి నుంచి వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న నల్లమలసాగర్ జలాశయానికి గోదావరి నీళ్లు తరలించాలనేది కొత్త ప్రణాళిక. అవసరమైతే ఈ జలాలను సోమశిలకూ మళ్లిస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రాధన్యత ఇస్తున్న నల్లమలసాగర్‌పై తెలం గాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఈ ప్రాజెక్టుపై ఆశ్రయిం చడంపై ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో అనే అనిశ్చితి అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా తెలెత్తింది. పోలవరంబనకచర్ల ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేరు మార్చి పోలవరం నల్లమలసాగర్‌గా చేపడుతోందని, ఆ ప్రాజెక్టును పూర్తిగా వ్యతిరేకించామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆది నుంచి చెబుతూ వస్తున్నారు. పోలవరంబనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకించామని అదే దారిలో కొత్త ప్రాజెక్టు వల్ల కోల్పోయే తెలంగాణ నీటి హక్కుల కోసం పోరాడతామని స్పష్టం చేస్తూనే ఉన్నారు. సుప్రీంకోర్టులో ఎవరు గెలుస్తారో, ఎవరు అన్యాయానికి గురవుతారో కాలమే పరిష్కారం చూపనుంది.

# కోట్లు కురిపించిన మినీ వేలం

## కామెరూన్ ఆల్ టైమ్ రికార్డ్

## రూ.25.20 కోట్లకుకొన్న కోల్‌కతా



**న్యూఢిల్లీ:** 2026 సీజన్‌కు సంబంధించిన ఐపీఎల్ మినీ వేలంలో గత రికార్డులన్నీ బద్దలయ్యాయి. మొదట్నుంచి అనుకున్నట్లుగానే ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ కామెరూన్ గ్రీన్‌కు భారీ డిమాండ్ ఏర్పడింది. అతడిని కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు రూ.25.20 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. దీంతో ఐపీఎల్ మినీ వేలం చరిత్రలో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా గ్రీన్ ఆల్ టైమ్ రికార్డ్ కొట్టాడు. అయితే ఈ వేలంలో యువక్రికెటర్లు కోట్లు కొల్లగొడుతుంటే, గత సీజన్లలో దంచేసిన ఆటగాళ్లకు మాత్రం చుక్కెదురైంది. కనీస ధరకు కూడా వీళ్లను కొనేందుకు ఏ ఫ్రాంఛైజీ ఆసక్తి చూపించలేదు. గతంలో మ్యాచ్ విజేతలుగా పేరొందిన రచిన్ రవీంద్ర, బెయిర్‌స్టో, విజయ్ శంకర్, డెవాన్ కాన్వే, బెయిర్‌స్టో, లివింగ్‌స్టోన్ వంటి హిట్టర్లను కనీస ధరకు కూడా ఎవరూ కొనలేదు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అర్ధ శతకాలతో రెచ్చిపోయిన పృథ్వీ షా, సర్ఫరాజ్ ఖాన్‌లను సైతం ఫ్రాంఛైజీలు పట్టించుకోలేదు. తెలుగు కుర్రాడు శ్రీకర్ భరత్ ను సైతం వదిలేశారు. వీరిలో పాటు న్యూజిలాండ్, ఆస్ట్రేలియా ప్లేయర్లకు కూడా వేలంలో బిగ్ షాక్ తగిలింది. జమ్ముకశ్మీర్ పేసర్ అకీబ్ దార్ రూ.8.40 కోట్లు పలకగా, ఉత్తరప్రదేశ్ కుర్రాడు ప్రశాంత్ వీర్ ఏకంగా రూ.14.20 కోట్లు కొల్లగొట్టాడు. మరో యంగ్‌స్టర్ కార్తిక్ శర్మను సైతం రూ.14.20 కోట్లకు చెన్నై సూపర్ కింగ్స్ దక్కించుకుంది. శ్రీలంక ఫాస్ట్ బౌలర్ మతీషా పతిరానా కోసం ఢిల్లీ, లక్నో జట్లు పోటీపడ్డాయి. చివరకు కోల్‌కతా రూ.18కోట్లకు వేలంలో దక్కించుకుంది.

ఆట

## షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో..

# మను, సిమ్రాన్‌కు స్వర్ణాలు



**న్యూఢిల్లీ:** డాక్టర్ కర్ణి సింగ్ షూటింగ్ రేంజ్‌లో జరిగిన 68వ జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల లో వరుసగా సీనియర్, జూనియర్ మహిళల 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ ఈవెంట్‌లలో డబుల్ ఒలింపిక్ పతక విజేత మను భాకర్, ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్ ఫైనల్ 2025 బంగారు పతక విజేత సిమ్రాన్‌ప్రీత్ కౌర్ బ్రార్ అత్యుత్తమ ప్రదర్శనలు ఇచ్చి బంగారు పతకాలు గెలుచుకున్నారు. ఫైనల్లో మను 36 పాయింట్లు సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. కర్ణాటకకు చెందిన దివ్య టిఎస్ 32 పాయింట్లతో రజతం గెలుచుకుంది. 28 టార్గెట్లను చేధించిన తర్వాత అంజలి చౌదరి కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఇక జూనియర్ మహిళల 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ ఫైనల్లో సిమ్రాన్‌ప్రీత్ కౌర్ బ్రార్ తన అద్భుతమైన ప్రదర్శనతో 39 పాయింట్లు సాధించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. ద్వారం ప్రణవి రజతం గెలుచుకోగా, హర్యానాకు చెందిన పాలక్ 20 పాయింట్లతో కాంస్యం గెలుచుకుంది. షూట్‌ఆఫ్‌లో ఓడిపోయిన తర్వాత తను శ్రీ తోమర్ (19) నాల్గవ స్థానంలో నిలిచాడు. ఆ తర్వాత సెజల్ రాజు కాంబ్లే (14), మేగానా సాదులా (11), లావణ్య కన్వర్ (7) ఉన్నారు. ఫైనల్‌లో పరిష రాణించలేదు. మహిళల టీమ్ 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ ఈవెంట్‌లో, మహారాష్ట్ర జట్టు శీతల్ ప్రీతమ్ దేశాయ్ (577-12+), అభిద్న్యా అశోక్ పాటిల్ (575-13+), రాహి సర్నోబత్ (574 -15+) కలిసి 1726-40+స్కోరుతో బంగారు పతకాన్ని గెలుచుకుంది.

## టీమిండియాలో

# వైస్ పోరు!

## శుభ్‌మన్ సీటుకే ఎసరు

## పోటీ పడుతున్న ప్లేయర్లు



**న్యూఢిల్లీ:** టీమిండియాలో వైఎస్ కెప్టెన్ కోసం ప్లేయర్ల మధ్య పోరు జరుగుతోంది. టీమిండియా యువ స్టార్, టీ20 వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కెరీర్ ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది. ఒకవైపు టీమ్ ఇండియా దక్షి ణాఫ్రికాపై విజయాలు సాధిస్తున్నప్పటికీ, గిల్ వ్యక్తిగత ప్రదర్శన మాత్రం అత్యంత పేలవంగా ఉందంటూ సాటి ప్లేయర్లే తెరవెనుక రాజకీయం చేస్తున్నారు. దీంతో 2025 సంవత్సరం గిల్ పాలిట ఒక పీడకలలా మారింది. కేవలం జైస్వాల్ మాత్రమే కాదు, అభిషేక్ శర్మ, సంజు శాంసన్ కూడా ఓపెనింగ్ స్లాట్ కోసం పోటీ పడుతున్నారు. సంజు శాంసన్ కూడా స్మాట్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. దీంతో 2026 టీ20 వరల్డ్ కప్ నాటికి గిల్ తన ఫామ్‌ను నిరూపించుకోకపోతే, వైస్ కెప్టెన్సీ మాట దేవుడెరుగు జట్టులో స్థానమే గల్లంతయ్యే ప్రమాదం ఉంది. ఈ ఏడాది గిల్ గణాంకాలు చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. ఒక ఓపెనర్‌గా, అందులోనూ వైస్ కెప్టెన్‌గా ఉన్న గిల్ ప్రదర్శన ఏమాత్రం ఆశాజనకంగా లేదు. ఈ ఏడాది ఇప్పటివరకు ఆడిన దాదాపు 15 టీ20 మ్యాచ్‌లలో గిల్ ఒక్క హాఫ్ సెంచరీ (50) కూడా నమోదు చేయలేకపోయాడు. అంతేకాకుండా ఈ ఏడాది అతని బ్యాటింగ్ సగటు కేవలం 24.25 మాత్రమే. ఇక స్ట్రైక్ రేట్ చూస్తే టీ20 ఫార్మాట్‌కు అవసరమైన వేగం గిల్ బ్యాటింగ్‌లో లోపించింది. దీంతో కెరీర్ రికార్డు పెద్ద ఆశాజనకంగా లేదు. ఇప్పటివరకు 35కి పైగా టీ20 మ్యాచ్‌లు ఆడినా, అతని కెరీర్ సగటు ఇంకా 30 లోపే (సుమారు 28.03) ఉండటం గమనార్హం. వీటన్నింటి దృష్ట్యా గిల్ స్థానానికి ఎసరు పెట్టేందుకు కొందరు పావులు కదుపుతున్నారు. గిల్ విఫలమవుతున్న వేళ, దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తున్న మరో యువ ఓపెనర్, డేంజర్ బ్యాటర్ యశస్వి జైస్వాల్ రూపంలో గిల్‌కు పెద్ద ముప్పు పొంచి ఉంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ లో ముంబై తరఫున ఆడుతున్న జైస్వాల్, హర్యానాపై అద్భుతమైన సెంచరీ (101 పరుగులు) బాది సెలెక్టర్లకు గట్టి సంకేతాలు పంపాడు. జైస్వాల్ వంటి విధ్వంసకర ఆటగాడు ఫామ్‌లో ఉండగా, నిలకడ లేని గిల్‌ను వైస్ కెప్టెన్ హోదాలో ఎన్నాళ్లు కొనసాగిస్తారనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. అలాగే వైస్ కెప్టెన్ లైన్లో సంజు, అభిషేక్ కూడా పోటీ పడుతున్నారు. కేవలం జైస్వాల్ మాత్రమే కాదు, అభిషేక్ శర్మ, సంజు శాంసన్ కూడా ఓపెనింగ్ స్లాట్ కోసం పోటీ పడుతున్నారు. సంజు శాంసన్ కూడా స్మాట్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. గిల్ తన బ్యాటింగ్ శైలిని మార్చుకోకపోతే, డగౌట్‌లో కూర్చోక తప్పదనే భావన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో రాబోయే మ్యాచ్‌లే గిల్ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

## భారత్ 315 రన్స్‌తో

# భారీ విజయం

## 93 పరుగులకే కుప్పకూలిన మలేసియా

**న్యూఢిల్లీ:** అండర్19 ఆసియా కప్ 2025లో భారత్ 315 పరుగుల తేడాతో మలేషియాను చిత్తుగా ఓడించింది. దుబాయ్ వేదికగా మంగళవారం టాస్ గెలిచి భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించిన మలేషియా జట్టు భారీ మూల్యం చెల్లించుకుంది. ఆరంభం నుంచి హిట్టింగ్ ప్రారంభించిన టీమిండియా పవర్ ప్లేలో బౌండరీల మోత మోగించింది. అదే సమయంలో వికెట్లు కూడా చేజార్చుకుంది. కెప్టెన్ ఆయుష్ మాత్రే, ఫస్ట్ డౌన్ బ్యాటర్లు విహాన్ మల్హోత్రా త్వరగా వికెట్లు కోల్పోగా, వైభవ్ సూర్యవంశీ 50 పరుగులు చేసి అవుటయ్యాడు. వేదాంత్ త్రివేది కూడా నిలకడగా



ఆడి సెంచరీ మిస్ చేసుకున్నాడు. అయితే మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కి వచ్చిన టీమిండియా వికెట్ కీపర్ అభిగ్యాన్ కుందు మలేషియా బౌలర్లకు చుక్కలు చూపెట్టాడు. 125 బంతులు ఆడిన అభిగ్యాన్ 17 ఫోర్లు, 9 సిక్సర్లతో 209 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. వేదాంత్, అభిగ్యాన్ నాలుగో వికెట్‌కు ఏకంగా 209 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఆఖర్లో కనిష్క్ చౌహాన్ అభిగ్యాన్ 36 బంతుల్లో 87 పరుగులు బాదడంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 408 పరుగులు చేసింది. మలేషియా బౌలర్ మొహమ్మద్ అక్రమ్ ఐదు వికెట్లు తీసుకున్నాడు. ఇక లక్ష్య ఛేదనలో మలేషియా 93 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో హంజా పంగి (35) టాప్ స్కోరర్ కాగా, డియాజ్ పాత్రో (13), ముహద్ అఫినిద్ (12) పరుగులు చేశారు. అజీజ్ వాజ్ది, మహ్మద్ హైరిల్, మహమ్మద్ అక్రమ్ డకౌట్ అయ్యారు. ముహమ్మద్ అలీఫ్ (1), మహమ్మద్ ఫతుల్ ముయిన్ (6), ఎన్ సత్నకుమారన్ (5) ఇలా వచ్చి అలా పెవిలియన్‌కు చేరారు. భారత్ బౌలర్లలో దీపేశ్ దేవేంద్రన్ (5/22) మలేషియా పతనాన్ని శాసించాడు. ఉదవ్ మోహన్ 2, కిషన్ కుమార్ సింగ్, ఖిలాన్ పటేల్, కాన్షిక్ చౌహాన్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

## నేటి సౌతాఫ్రికా సిరీస్:

# టీమిండియాకు షాక్

## అక్షర్ స్థానంలో షాబాజ్ అహ్మద్





**న్యూఢిల్లీ:** ధర్మశాల వేదికగా దక్షిణాఫ్రికా జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో విజయం సాధించి జోష్‌లో ఉన్న భారత జట్టుకు షాక్ తగిలింది. స్టార్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ దక్షిణాఫ్రికాతో ఈ నెల 17 నుండి జరగనున్న చివరి రెండు టీ20 మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. ఈ విషయాన్ని బీసీసీఐ వెల్లడించింది. అతడు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిపింది. అతడి స్థానంలో లెఫ్టార్మ్ స్పిన్ ఆల్‌రౌండర్ షాబాజ్ అహ్మద్ ను ఎంపిక చేసింది. బెంగాల్‌కు చెందిన 31 ఏళ్ల షాబాజ్ అహ్మద్ టీమిండియా తరఫున ఇప్పటి వరకు 3 వన్డేలు, 2 టీ20లు ఆడాడు. మొత్తం 5 వికెట్లు పడగొట్టాడు. ఇక ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ప్రస్తుతం భారత్ 2-1తో ఆధిక్యంలో ఉంది. ఈ నెల 17న లక్నో వేదికగా భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య నాలుగో టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లోనూ విజయం సాధించి సిరీస్‌ను మరో మ్యాచ్ ఉండగానే గెలుచుకోవాలని భారత్ భావిస్తోంది. మరోవైపు ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి సిరీస్‌ను సమం చేయాలని సౌతాఫ్రికా పట్టుదలగా ఉంది. చివరి రెండు టీ20ల కోసం నవీకరించిన టీమిండియాలో సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ (వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, షాబాజ్ అహ్మద్ ఉన్నారు.

# ఆల్‌టైమ్ కనిష్టానికి రూపాయి




## డాలర్ వర్సెస్ భారత్ రూపీ 91.14

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** డాలరుతోరూపాయి చెలామణీ మరింతగా క్షీణించింది. విదేశీ కరెన్సీ మార్పిడి కౌంటర్లలో భారత్‌రూపాయి ముందురోజు 90.78 వద్ద చెలామణి అయితే మంగళవారం మరికొంత క్షీణించింది. 90.98రూపాయలవద్ద చెలామణి కొనసాగింది. ఉదయం 12 గంటలప్రాంతంలో 36 పైసలు క్షీణించి రూ.91.14వద్ద ఆల్‌టైమ్ కనిష్టానికి పడిపోయింది. పది ట్రేడింగ్ సెషన్లలో రూపాయివిలువ 90 నుంచి 91కి క్షీణించడం పతనాన్ని మరింతగా సూచిస్తోంది. భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం జాప్యం కావడంతో ఇన్వెస్టర్లు సెంటిమెంట్ దెబ్బతిన్నట్లు కనిపిస్తోంది. ఈ ప్రభావంతో మార్కెట్లనుంచి డాలర్‌పెట్టుబడులు కూడా ఎక్కువ విత్‌డ్రా అవుతున్నాయి. ఫలితంగా డాలర్ రోజురోజుకూ పటిష్టం అయి రూపాయి క్షీణతకు కారణం అవుతోంది. మార్కెట్ల ఒడిదొడుకులుకూడా ఇందుకు కారణం అవుతున్నట్లు అంచనా. ట్రేడింగ్‌ముగిసే సమయానికి 35 పైసలు క్షీణించిందని కరెన్సీ నిపుణులు చెపుతున్నారు. 2025లో ఇప్పటివరకూ రూపాయి 6.3శాతం క్షీణించింది. ఒక్క డిసెంబరులోనే భారత్ కరెన్సీ 1.72శాతం క్షీణించింది. ఈనెల 3వ తేదీ కూడా రూపాయి 90 దిగువకు పడిపోయిన సంగతి తెలిసిందే. దీనికితోడు కరెంటుఖాతా లోటుకూడా కనిపిస్తోంది. దేశ వాణిజ్యలోటు కూడా ఐదునెలల కనిష్టానికి అంటే 24.53 బిలియన్ డాలర్లకు చేరింది. కొంతలో కొంత ఎగుమతులు పెరగడంతో వాణిజ్యలోటు కొంత ఊరటనిచ్చిందని అంచనా. అయితే ఈక్విటీ మార్కెట్లలో ఇన్వెస్టర్లు మాత్రం 1.61 లక్షలకోట్లు ఇప్పటివరకూ విత్‌డ్రాచేసారు. అంటే పెట్టుబడులు ఉపసంహరించుకున్నారు. ఒక్క డిసెంబరులోనే ఇప్పటివరకూ రూ.17,821కోట్లు విత్‌డ్రా అయ్యాయి. ప్రధాన ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్ గత వారం మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చినాటికి భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం ఖరారు కావచ్చని అంచనావేస్తూ చేసిన వ్యాఖ్యలు రూపాయిక్షీణతను కొంత కట్టడిచేసాయి.

# నష్టాల్లోనే ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ



## ఇండో యుఎస్ ట్రేడ్ డీల్ డిలే ఎఫెక్ట్!

## ఆల్‌టైమ్ కనిష్టానికి రూపాయి మూలం

**ముంబయి, డిసెంబరు 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, దేశీయంగా మెటల్, రియల్టీ, ఫైనాన్షియల్ రంగాల షేర్లలో వెల్లువెత్తిన అమ్మకాల ఒత్తిడి సూచీలపై తీవ్ర ప్రభావం చూపింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 533.50 పాయింట్లు నష్టపోయి 84,679.86 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 167.20 పాయింట్లు క్షీణించి 25,860.10 వద్ద ముగిసింది. సెన్సెక్స్ షేర్లలో యాక్సిస్ బ్యాంక్, ఎటర్నల్ అత్యధికంగా 5 శాతం వరకు పతనమయ్యాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్, ఎన్టీపీసీ వంటి హెవీవెయిట్ షేర్లు కూడా ఒక శాతానికి పైగా నష్టపోయాయి. మరోవైపు, టైటాన్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు మాత్రం ఒక శాతానికి పైగా లాభపడి మార్కెట్‌కు కొంత మద్దతునిచ్చాయి. ఎంఎం, ఏషియన్ పెయింట్స్, ట్రెంట్ షేర్లు కూడా స్వల్ప లాభాలతో గ్రీన్‌లో ముగిశాయి. విస్తృత మార్కెట్లోనూ ఇదే ధోరణి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.83 శాతం, స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.92 శాతం నష్టపోయాయి. రంగాల వారీగా రియల్టీ, ప్రైవేట్ బ్యాంక్, పిఎస్‌యూ బ్యాంక్, ఐటీ సూచీలు నష్టాల్లో ముగియగా, కన్స్యూమర్ డ్యూరబుల్స్, మీడియా రంగాల షేర్లు మాత్రమే లాభపడ్డాయి. మరోవైపు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ మరింత క్షీణించి 91.14 వద్ద చారిత్రక కనిష్ఠ స్థాయికి చేరింది. మార్కెట్ నిపుణుల ప్రకారం, నిఫ్టీ 25,870 కీలక సపోర్ట్ స్థాయిని కోల్పోవడం వల్ల ప్రతికూల సెంటిమెంట్ పెరిగింది. స్వల్పకాలంలో నిఫ్టీ 25,700 స్థాయికి దిగివచ్చే అవకాశం ఉందని, ఎగువన 25,95026,000 జోన్ కీలక నిరోధకంగా పనిచేయవచ్చన్న అంచనాలున్నాయి. బిఎస్ఇలో మొత్తం 1654 షేర్లు పెరిగితే 2523 షేర్లు క్షీణించాయి. 170 కంపెనీల షేర్లు మాత్రం యధాతథంగా కొనసాగాయి. బిఎస్ఇ స్మాల్‌క్యాప్‌సూచీ 0.69శాతం క్షీణిస్తే మిడ్‌క్యాప్‌సూచీ 0.78శాతం పడిపోయింది.

## ఛాట్‌జిపిటిలో కొత్త ఫీచర్

# 'అడల్ట్ మోడ్'



**శాన్‌ఫ్రాన్సిస్కో, డిసెంబరు 16: :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో సంచలనాలు సృష్టిస్తున్న ఓపెన్‌ఎఐ, తన ఛాట్‌జిపిటిలో మరో కొత్త ఫీచర్‌ను తీసుకురాబోతోంది. ప్రత్యేకించి వయోజనులను లక్ష్యంగా చేసుకుని 'అడల్ట్ మోడ్'ను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త ఫీచర్ 2026 మొదటి త్రైమాసికంలో అందుబాటులోకి వస్తుందని కంపెనీ వర్గాలు వెల్లడించాయి.
ఓపెన్‌ఎఐ అప్లికేషన్స్ సిఇఒ ఫిడ్జీ సిమో, కొత్త జిపిటి5.2 మోడల్‌పై జరిగిన సమావేశంలో ఈ విషయాన్ని ప్రకటించారు. 'అడల్ట్ మోడ్' అనేది వయసు ధ్రువీకరించబడిన వయోజనులకు మాత్రమే అందు బాటులో ఉంటుందని ఆమె స్పష్టంచేశారు. మైనర్లు దీనిని వినియోగించకుండా కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందు కోసం ఎంపిక చేసిన కొన్ని దేశాల్లో ఇప్పటికే వయసు నిర్ధారణ ప్రక్రియను పరీక్షిస్తున్నట్లు వివరించారు. ఈ ఫీచర్ వినియోగదారు లందరికీ డిఫాల్ట్‌గా ఆఫ్ చేయబడి ఉంటుంది. అవసరమైన వారు ప్రత్యేకంగా అభ్యర్థించి, వయసు ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేస్తేనే అడల్ట్ మోడ్ కంటెంట్‌ను యాక్సెస్ చేయగలరు. ఈ మోడ్‌కు కొన్ని పరిమితులు ఉంటాయని సంస్థ తెలిపింది. ఓపెన్‌ఎఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ సైతం తన ఎక్స్ ఖాతా ద్వారా ఈ అప్‌డేట్‌పై స్పందించారు. సున్నితమైన కంటెంట్ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించేందుకే ఈ పటిష్ఠమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# 600 బిలియన్ డాలర్లతో మస్క్ టాప్ బిలియనీర్



**న్యూయార్కు, డిసెంబరు 6:** టెక్ దిగ్గజం, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ చరిత్ర సృష్టించారు. 600 బిలియన్ డాలర్ల నికర సంపదను సాధించిన తొలి వ్యక్తిగా ఆయన రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ వెల్లడించిన వివరాల ప్రకారం స్పేస్ టెక్నాలజీ సంస్థ స్పేస్‌ఎక్స్ త్వరలో పబ్లిక్ ఇష్యూకి రానుందన్న వార్తలే ఈ భారీ పెరుగుదలకు కారణంగా నిలిచాయి. స్పేస్‌ఎక్స్‌ను సుమారు 800 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌తో పబ్లిక్ లిస్టింగ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. స్పేస్‌ఎక్స్‌లో మస్క్‌కు దాదాపు 42 శాతం వాటా ఉంది. ఈ వాల్యుయేషన్ ప్రకారం ఒక్క స్పేస్‌ఎక్స్ నుంచే ఆయన సంపదకు 168 బిలియన్ డాలర్లు అదనంగా చేరతాయి. దీంతో సోమవారం నాటికి ఆయన మొత్తం సంపద 677 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఫోర్బ్స్ అంచనా వేసింది. గత అక్టోబర్‌లోనే మస్క్ 500 బిలియన్ డాలర్ల మార్క్‌ను దాటిన విషయం తెలిసిందే. మస్క్ సంపద పెరగడానికి టెస్లా, ఎక్స్‌ఎఐ కంపెనీలు కూడా దోహదం చేస్తున్నాయి. టెస్లాలో ఆయనకు 12 శాతం వాటా ఉండగా, ఈ ఏడాది ఆ కంపెనీ షేర్లు 13 శాతం పెరిగాయి. డ్రైవర్ సీటులో సేఫ్టీ మానిటర్ లేకుండా రోబోట్యాక్సీలను పరీక్షిస్తున్నామని మస్క్ ప్రకటించడంతో సోమవారం టెస్లా స్టాక్ దాదాపు 4 శాతం లాభపడింది. మరోవైపు మస్క్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ ఎక్స్‌ఎఐ కూడా 230 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌తో 15 బిలియన్ డాలర్ల నిధుల సమీకరణకు చర్చలు జరుపుతోంది. ఈ పరిణామాలపై వ్యాఖ్యానించేందుకు మస్క్, టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్‌ఎఐ సంస్థలు వెంటనే స్పందించలేదని రాయిటర్స్ తెలిపింది.




# ఎటిఎం, యుపిఐలతో పిఎఫ్ విత్‌డ్రా

**న్యూఢిల్లీ,డిసెంబరు 16:** వచ్చే ఏడాది మార్చిలోగా ఎటిఎం, యూపిఐ ద్వారా పిఎఫ్ ఉపసంహరణ సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తామని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ వెల్లడించారు. ఇపిఎఫ్ఒ చందాదారులు పిఎఫ్ నిధుల ఉపసంహరణ ప్రక్రియను సులభతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా ఎటిఎం, యూపిఐ ఉపసంహరణ సదుపాయం తీసుకొస్తామని గతంలోనే ప్రకటించింది. పిఎఫ్ సొమ్ము ఉద్యోగులదేనని, ఈ మొత్తాన్ని ఉపసంహరించుకునే ప్రక్రియను సులభతరం చేయాలని చూస్తున్నామని అన్నారు. ఎటువంటి కారణం చూపకుండా 75 శాతం వరకు పిఎఫ్‌ను ఉపసంహరించుకోవచ్చని స్పష్టం చేశారు. ఎటిఎం ద్వారా పిఎఫ్ ఉపసంహరణకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. 2026 మార్చిలోపు అందుబాటులోకి వస్తుందని తెలిపారు.
ఇపిఎఫ్ఒ ఖాతాలో ఉన్న సొమ్మును ఉపసంహరించుకోవడానికి ఉద్యోగులు ఎన్నో పత్రాలు సమర్పించవలసి వస్తోందని అన్నారు. ఇప్పటికే ఆధార్, యూఎఎన్ అనుసంధానమయ్యాయని గుర్తు చేశారు. పిఎఫ్ ఖాతాను బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేయడం ద్వారా డెబిట్ కార్డుతో ఎటిఎంలో ఉపసంహరించుకునే సదుపాయం అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు.

# భారత్ కరెన్సీని దేశంలోకి అనుమతించిన నేపాల్

## రూ.200, రూ.500 నోట్లు తెచ్చుకునే సౌలభ్యం




**ఖాట్మండు, డిసెంబరు 16:** భారత్-నేపాల్ మధ్య ప్రయాణించే వారికి నేపాల్ ప్రభుత్వం శుభవార్త అందించింది. భారత కరెన్సీకి చెందిన రూ.200, రూ.500 నోట్లను తమ దేశంలోకి తీసుకురావడానికి, తీసుకెళ్లడానికి అనుమతిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం నేపాల్, భారత పౌరులిద్దరికీ వర్తిస్తుంది. కేబినెట్ సమావేశం నేపాల్‌సమాచార మంత్రి జగదీశ్ ఖరేల్ ఈ వివరాలు వెల్లడించారు. భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) నవంబరు 28న జారీ చేసిన నోటిఫికేషన్‌కు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం, ఇరు దేశాల పౌరులు రూ.25 వేల పరిమితి వరకు ఈ నోట్లను తమ వెంట ఉంచుకోవచ్చు. ఈ నిర్ణయం వల్ల వైద్య చికిత్సల కోసం భారత్‌కు వచ్చే నేపాల్ పౌరులకు, అలాగే నేపాల్‌ను సందర్శించే భారత పర్యాటకులకు, యాత్రికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని నేపాల్ రాష్ట్ర బ్యాంక్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఇప్పటి వరకు రూ.100 కంటే ఎక్కువ విలువైన భారత నోట్లను కలిగి ఉండటం నేపాల్‌లో చట్టవిరుద్ధం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. 2016 నవంబర్‌లో భారత్ రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేసిన తర్వాత నేపాల్ కూడా ఆ నోట్ల వినియోగాన్ని నిషేధించింది. ఆ సమయంలో మార్పిడి కాని సుమారు రూ.5 కోట్ల విలువైన పాత నోట్లు ఇప్పటికీ నేపాల్ బ్యాంకింగ్ వ్యవస్థలోనే ఉన్నాయని అక్కడి సెంట్రల్ బ్యాంక్ గణాంకాలు చెబుతున్నాయి. తాజా నిర్ణయంతో సరిహద్దు ప్రాంతాల ప్రజల దైనందిన కార్యకలాపాలు సులభతరం కానున్నాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., IslamiaJr.College Compound, MGM Road, Warangal-506002. RNI No.64849 Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.